


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

శనివారం 21, జూన్, 2025


- త్రుటిలో తప్పిన పెను ప్రమాదం
- హుటా హుటిన ఘటన స్థలానికి చేరుకున్న రేంజ్ ఆఫీసర్.
- మరో చంద్రుగొండలా కానుందని సూర్య కథనం
- సెక్షన్ ఆఫీసర్ పై మారణాయుధాలతో వలస గిరిజనుల దాడి
- అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- ఏజెన్సీ నాన్ ఏజెన్సీలో అటవీ భూములు ఆక్రమిస్తే చర్యలు తప్పవు

# అశ్వాపురం రేంజ్‌లో సెక్షన్ ఆఫీసర్‌పై కత్తితో దాడి



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)- గొత్తి కోయలకు ఎంత ఇచ్చిన తక్కువేనేమో... వారి కోసం అటవీ భూమిని సైతం కేటాయించారు.అయినా వారిలో అత్యాశ చావలేదానిపిస్తోంది. అంతే ఇంకేముంది తన విధి నిర్వర్తించేందుకు శుక్రవారం సెక్షన్ ఆఫీసర్ నాగరాజు అన్యాక్రాంతానికి గురవుతున్న అటవీ భూమిని కాపాడేందుకు కందకం (ట్రెంచ్) తీస్తుంటే సెక్షన్ ఆఫీసర్ వలస గిరిజనులు వేట కొడవళ్ళతో మూకుమ్మడి దాడికి పాల్పడ్డారు. ప్రయత్నించిన ఆదివాసులు. ఇరువెండి బీట్ పరిధిలో 35 హెక్టార్ల ఫారెస్ట్ భూమిలో జేసీబీతో కందకాలు తీస్తున్న క్రమంలో సిబ్బంది, రాంబాబు, రమేష్, చందు, ఉపేందర్, మరికొందరు సంఘటన స్థలంలో ఉన్నారు.

2లో..



# తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు పార్టీ పదవులు ఇస్తుంది

2లో

ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్

వైరా సూర్య మేజర్ న్యూస్ : ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన నూతిసత్యనారాయణకు గౌడ సంఘం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వైరా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఎన్ వి ఎస్ గార్డెన్‌లో జరిగిన అభినందన సభ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్ రాష్ట్ర హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్య నారాయణ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని పీసీసీ ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణను ఘనంగా సన్మానించారు.



- నకిలీ విత్తనాలతో కుదేలు అవుతున్న రైతులు
- విత్తన దుకాణాల్లో కనిపించని అధికారులు తనిఖీలు!

# యథేచ్ఛగా నకిలీ పురుగు మందుల అమ్మకం..!?

అశ్వారావుపేట రూరల్, సూర్య (మేజర్ న్యూస్) - మండలంలో నకిలీ విత్తనాలు, పురుగు మందులు రాజ్యమేలుతున్నాయి. చీడపీడలను చంపాలంటే.. పురుగుమందుల్లో రసాయనాలు ఎంతుండాలో అంతనే ఉండాలి. మోతాదు తక్కువైతే పురుగులు చావవు. ఎక్కువైతే పురుగులతో పాటు మనుషులూ చచ్చిపోయే ప్రమాదం ఉంటుంది. ప్రముఖ బ్రాండ్ల పేరుతో రైతును బోల్తా కొట్టిస్తున్నారు. అట్లనే ఎకరాకు ఎంత మందు అవసరమో అంతనే పిచికారీ చేయాలి. తక్కువైతే హాని చేసే కీటకాలు చావవు. ఎక్కువైతే మంచి కీటకాలు, పక్షులూ చనిపోతాయి. అంతేకాకుండా భూమి కూడా కలుషితమైపోతది. అందుకే.. ఈ విషయంలో వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలి. మరోవైపు పురుగుమందుల కంపెనీలు, డీలర్లను అదుపు చేయాలి కానీ.. ఇలాంటి చర్యలేమీ లేకపోవడంతో అశ్వారావుపేట మండలంలో పురుగు మందులు, నకిలీ విత్తనాలు ఇష్టమొచ్చినట్లుగా అమ్మకాలు జరుగుతున్నాయి. ప్రభుత్వ అధికారుల సూచనలను పట్టించుకోకుండా అంతా మా ఇష్టమే అనే విధంగా విచ్చలవిడిగా పురుగు మందులు, నకిలీ విత్తనాలు అమ్మకాలతో అందినకాడికి దండుకుంటున్నారు. 2వ పేజీలో...







- ఖమ్మం బోనకల్లు ప్రధాన రహదారిపై నిత్యం రోడ్డు ప్రమాదాలు.......
- నాలుగు లైన్ల రహదారి కి మోక్షం ఎప్పుడు......

# వరుస ప్రమాదాలతో గాలిలో కలిసిపోతున్న ప్రాణాలు...

చింతకాని సూర్య మేజర్ న్యూస్ : ఖమ్మం నుండి బోనకల్లు వెళ్లే ప్రధాన రహదారిపై నిత్యం పదుల సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రయాణికుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. గురువారం రోజు రాత్రి సమయంలో పందిళ్ళపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో నాగులవంచ నుండి ఖమ్మం వెళుతున్న కారు ఖమ్మం నుండి పందిళ్ళపల్లి వస్తున్న యువకుడిని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. శుక్రవారం రోజు గాంధీనగర్ శివారులో లారీ ఆటో ఢీకొని ఆటోలో ఉన్న యువకుడు మృత్యుతో పోరాడుతున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతిరోజు ఖమ్మం నుండి బోనకల్ వరకు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య చాలా ఎక్కువగానే ఉంటుంది. అధికారులు పాలకులు ఈ రహదారిపై ప్రయాణాలు చేస్తూ ఉంటారు. పాలకులు స్పందించి ఖమ్మం బోనకల్ రహదారిని నాలుగు లైన్ల రహదారిగా నిర్మించి ప్రమాదాల నివారించాలని ప్రయాణికులు కోరుతున్నారు. వాహనాల రద్దీతో వరుస ప్రమాదాలతో ప్రయాణికులు ప్రాణాలు కోల్పోతున్నారు.

2లో

# అశ్వాపురం రేంజ్‌లో సెక్షన్ ఆఫీసర్‌పై కత్తితో దాడి

మొదటి పేజీ తరువాయి

అమాంతంగా సెక్షన్ ఆఫీసర్ నాగరాజుపై వలస ఆదివాసి కుటుంబాలు మూకుమ్మడిగా అడ్డుకొని, సెక్షన్ ఆఫీసర్ నాగరాజు పై కత్తితో దాడిచేసి హత్య చేయడానికి ప్రయత్నించారు. సమీపంలో సిబ్బంది అందుబాటులో ఉండటంతో ఆయన ప్రాణాపాయ స్థితి నుండి బయటపడ్డారు.

### మరో చంద్రుగొండలా మారనుందని ముందే చెప్పిన 'సూర్య'

ఇటీవల ఇలాంటి సమస్య ఎదురైతే అక్కడి అటవీ శాఖ అధికారి ఆపడానికి ప్రయత్నిస్తే ఆ అధికారిని హత్య చేసిన ఉదంతం అందరికీ తెలిసిందే. అప్పుడే అశ్వాపురం రేంజ్ పరిధిలో ఇదే సీన్ రిపీట్ అవుతుందని ముందే గ్రహించింది 'సూర్య' దిన పత్రిక. అంతేగాకుండా మణుగూరు, అశ్వాపురం, సమీప రేంజ్ పరిధిలో రేగులగండి ప్రాంతంలో అటవీ భూములను కాపాడే గ్రామంలో రేంజర్ ఉపేందర్, సెక్షన్ ఆఫీసర్ పై గొత్తి కోయలు ఫారెస్ట్ అధికారుల సిబ్బందిపై దాడి చేయడంతో ప్రమాదం నుండి బయటపడ్డారు. రేంజర్ ఉపేందర్ చేతికి బలమైన కావడంతో ఈ విషయంపై వారిపై కేసు నమోదు చేశారు. అటవీశాఖ అధికారులు అడవిని కాపాడుతుంటే వారికి సరైన రక్షణ లేకపోవడంతో చంద్రుగొండలో రేంజర్ శ్రీనివాస్ పై వలస ఆదివాసులు మారణాయుధాలతో దాడి చేయడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. అటవీ సంరక్షణకు సిబ్బంది కాపాడే ప్రయత్నంలో సరైన రక్షణ లేకపోతే వారి ప్రాణాలు అనంత లోకాల్లో కలిసే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా అటవీ శాఖ ఉన్నతాధికారులు, ఇబ్బందికి సరైన రక్షణ కల్పించి, దుండగులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### సంఘటనకు గల కారణాలు :

రేంజి పరిధిలో ఇరువెండి సెక్షన్, బీట్ పరిధిలో వలస ఆదివాసి కుటుంబాలు అటవీ ప్రాంతంలో నివాసముంటూ సుమారు వందల ఎకరాల అటవీ భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయంపై రేంజ్ అధికారులు సిబ్బంది ప్రాంతానికి చేరుకుని వారితో మాట్లాడి అడవులను నరికి వేతను ఆక్రమించుకుంటే కఠినమైన చర్యలు తప్పవని వారికి తెలియజేస్తూ అన్యాక్రాంతం చేసిన భూముల వివరాలను సేకరించారు. వారి వివరణ ప్రకారం ఒకే కుటుంబానికి 5 ఎకరాల భూమిని సాగు చేసుకున్నారు. సాగు భూమిలోంచి కొంత భూమిని ప్లానిటేషన్ కు అవకాశం ఇవ్వాలని సమావేశం ఏర్పాటుచేసి సుమారు 35 హెక్టర్ల భూమిలో ప్లాంటింగ్ చేయడానికి వారు ఆమోదం తెలియజేశారు. కోసా గుంపు, 35 కుటుంబాలు నివాసం, 145 యాక్టర్ల అటవీ భూమి స్వాధీనం చేసుకున్నారు. వారి అనుమతితో తీసుకున్నది 15 ఎకరాలు. ఏది ఏమైనా ఉన్నదాంట్లో సరి పెట్టుకొని ఆనందమైన జీవితం గడపాలే కానీ ఇలా అత్యాశకు పోయి ప్రశాంతత కోల్పోకూడదని మేధావులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

### సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి :

రేంజ్ పరిధిలో అటవీ హక్కులు ఉల్లంఘించి, ఏజెన్సీ నా ఏజెన్సీ, ప్రాంతాల్లో అటవీ భూములను అక్రమంగా స్వాధీనం చేసుకొని అమ్మకాలు చేస్తున్న అతని వ్యక్తులపై శాఖా పరమైన చర్యలు తీసుకొని చట్టపరంగా కఠిన శిక్షలు చట్టంలో ఉన్నటువంటి కఠినమైన పీడీ యాక్ట్ నమోదు చేసే తప్ప అటవీ భూములు అన్యక్రాంతం జరగకుండా కాపాడుకోవచ్చని స్థానికుల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై అశ్వాపురం రేంజ్ ఆఫీసర్ సిద్ధ బోయిన రమేష్ ,బూర్గంపాడు స్టేషన్లో ఆదివాసులపై ఫిర్యాదు చేయడంతో ఎస్సై రాజేష్ విచారణ చేపట్టి కేసు నమోదు చేయనున్నారు.

# యథేచ్ఛగా నకిలీ పురుగు మందుల అమ్మకం..!

మొదటి పేజీ తరువాయి



నిబంధనల ప్రకారం, పురుగు మందులు, పెస్టిసైడ్స్ కెమికల్స్ నిర్ణీత పర్సేంటేజీలోనే ఉపయోగించాలి. కొన్ని ప్రొడక్ట్‌ల్లో ఉండాల్సిన పర్సంటేజీ కంటే తక్కువగా ఉంటున్నాయి. ఎక్స్ పర్ట్ లు సూచించిన ప్రమాణాల కంటే ఎక్కువగా ఉంటే అవి విషతుల్యంగా మారి పర్యావరణానికి ముప్పుగా మారుతాయి. ప్రమాణాల కంటే తక్కువగా ఉంటే క్రిమికీటకాలపై ఆ రసాయనాలు పని చేయవు. కానీ, ఇలాంటి రసాయనాలు, పలు ఫెస్టిసైడ్ కంపెనీలు, డీలర్లు, షాపులకు, గ్రామాలలో ఉండే పెట్టుబడిదారులకు విచ్చలవిడిగా సరఫరా చేస్తుండటంతో, వాళ్లూ ఇష్టమొచ్చినట్లు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు.ఏ పంటకు ఏ తెగులొస్తది? ఏ మందు, ఎంత వాడాలి? అన్న విషయాలపై రైతులకు అవగాహన కల్పించే అధికారులు లేకపోవటం ప్రథమ కారణం . దీంతో పక్క రైతులను చూసో, లేదంటే మార్కెట్లో డీలర్లు, షాపుల యజమానులు, మండల పరిధిలోని అనేక గ్రామాలలో పెట్టుబడి దళారి వ్యవస్థ వాళ్లు ఏది చెబితే అది, ఎంత చెబితే అంతకు పురుగుమందులు, విత్తనాలు కొంటున్నారు. రైతులకు కొన్నిసార్లు కల్తీ పురుగు మందులను అంటగడుతుండగా, మరికొన్ని సార్లు ప్రమాణాలకు మించి కెమికల్స్ ఉన్న మందులను అమ్ముతున్నారు. దీంతో ఇలాంటి మందులను పిచికారీ చేసిన తర్వాత రైతులు విష ప్రభావంతో మరణిస్తున్న సంఘటనలూ కూడా ఉన్నాయి? కల్తీ పురుగు మందుల వల్ల తెగుళ్లు పోకుండా పంటలు దెబ్బతిన్న సందర్భాలు ఉన్నాయి. పంట దిగుబడి రాక రైతులు ఆర్థికంగా దెబ్బ తింటున్నారు. నకిలీ మొక్కజొన్న విత్తనాలు కారణంగా నారాయణపురం, ఖమ్మంపాడు, పరిసర ప్రాంతాలలో దిగుమతి రాక రైతులు భారీగా నష్టపోయారు. మండలంలో ఇంత బహిర్గతంగా అనుమతులు లేకుండా నకిలీ పురుగుమందులు, నకిలీ విత్తనాలు అమ్మకాలు జరుగుతున్న నేపథ్యంలో వ్యవసాయ శాఖ స్పందించడం లేదని రైతులు ప్రశ్నిస్తున్నారు. మండలంలోని పలు షాపుల్లో అయితే నిబంధనలకు విరుద్ధంగా ఉన్న కంపెనీల రసాయనాలు ఇప్పటికీ మార్కెట్‌లో దొరుకుతున్నట్లు తెలుస్తోంది. గ్రామాలలో అయితే సంబంధించిన అధికారులకి కళ్లగంతల కట్టి బహిరంగంగా పెట్టుబడిదారులు స్వయంగా రైతులకు నిషేధిత కంపెనీలకు సంబంధించిన పురుగు మందులు అంటకడతున్నారని ఆరోపణలు ఉన్నాయి.అధికారులు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారన్న విమర్శలు ఉన్నాయి. విత్తనాలు, పురుగుమందులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక రేట్లతో ఆయా గ్రామాలలో రైతులను మోసం చేస్తూ ఎమ్మార్పీ ధరలు కంటే అధికంగా రైతన్నల నుంచి దండుకుంటున్నారు. నియంత్రణ చేసే అధికారులు లేక విచ్చలవిడిగా మండల వ్యాప్తంగా పురుగుమందులు విత్తనాలు సరఫరా చేస్తున్నారు.

## మనస్థాపంతో యువకుడి బలవన్మరణం

**కొత్తగూడెం క్రైమ్ సూర్య (మేజర్ న్యూస్)–** డ్రంక్ అండ్ డ్రైవ్ లో పోలీసులకు చిక్కిన ఒక యువకుడు తరచు పోలీసుల నుంచి చలానా విషయమై ఫోన్లు రావడంతో తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న ఘటన కొత్తగూడెంలో శుక్రవారం జరిగింది. ఇందుకు సంబంధించి స్థానికుల వివరాల ప్రకారం ముదిగొండకు చెందిన ఇరుకు గోపి (25) సంవత్సరం క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. ముదిగొండ నుంచి కొద్దికాలం క్రితమే కొత్తగూడెం పట్టణంలోని బర్లిఫిట్ ఏరియాకి వచ్చి ఇక్కడ నివాసం ఉంటున్నాడు. ఇటీవల పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో మద్యం సేవించి పట్టుబడ్డాడు. మద్యం సేవించి పట్టుబడ్డ వారికి కోర్టు విధించే జరిమానాను చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఈ జరిమానా విషయమై తరచూ పోలీసుల నుంచి ఫోన్లు



రావడంతో విషయాన్ని తల్లిదండ్రుల దృష్టికి తీసుకొని వెళ్ళాడు. తల్లిదండ్రులు మందలించి డబ్బులు పంపిస్తామని చలనా డబ్బులను చెల్లించాలని సూచించారు. అయితే తాను మద్యం సేవించి పోలీసులకు పట్టుబడటం, కోర్టు వారు విధించే జరిమానాను చెల్లించడం కొంత నామోషిగా భావించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి భార్య ఉంది. వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు పార్టీ పదవులు ఇస్తుంది

మొదటి పేజీ తరువాయి







ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ రాష్ట్ర హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సారధ్యంలో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని కోరారు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో పీసీసీ ప్రధాన కార్యదర్శిగా నూతి సత్యనారాయణను నియమించటం అభినందనీయమని అన్నారు. భట్టి విక్రమార్క పాదయాత్రలో నూతి సత్యనారాయణ ప్రముఖ పాత్ర వహించి పాదయాత్రను విజయ వంతం చేశారని సత్యనారాయణ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పువ్వాళ దుర్గాప్రసాద్ రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ మున్సిపల్ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ నరసింహారెడ్డి మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు మహమ్మద్ జావేద్ బొర్రా రాజశేఖర్ మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకానికి జైపాల్, దొడ్డ పుల్లయ్య కొనిజర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వడ్డే నారాయణరావు బోళ్ల గంగారావు పమ్మి అశోక్ మచ్చ బుజ్జి మట్టూరి వెంకటేశ్వర్లు నంబూరి కనకదుర్గ ఏనుకూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు స్వర్ణ నరేందర్ దార్న రాజశేఖర్, కోసూరి శీను దర్జీ చెన్నారావు మరికంటి డిడి కుమారి జిల్లా కిసాన్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# వరుస ప్రమాదాలతో గాలిలో కలిసిపోతున్న ప్రాణాలు

మొదటి పేజీ తరువాయి

ఈ ప్రమాదాల కారణంగా ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి కారణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. వేగంగా వాహనాలు నడపడం వల్ల నియంత్రణ కోల్పోయి ప్రమాదాలు జరుగుతున్నాయి. మద్యం సేవించి మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల డ్రైవర్ల ప్రతిస్పందన సమయం తగ్గిపోయి ప్రమాదాలు జరిగి ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతునాయి.రోడ్డుపై ఉన్న మలుపులు, గుంతలు, ఇతర అడ్డంకుల కారణంగా వాహనాలు నియంత్రణ కోల్పోయి ప్రమాదాలు జరుగుతున్నాయి. పాఠశాలలు, కళాశాలల దగ్గర వాహనదారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల పిల్లలు ప్రమాదాల బారిన పడుతున్నారు.

### రహదారి భద్రతా నియమాలను పాటించకపోవడం:

చాలా మంది రహదారి భద్రతా నియమాలను పాటించకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. రహదారి భద్రత, ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు అవగాహన లేకపోవడం కూడా ప్రమాదాలకు ఒక కారణం.

### ప్రమాదాల నివారణకు చర్యలు:

అతివేగాన్ని నియంత్రించాలి: రహదారిపై వేగ నియంత్రణ పరికరాలను ఏర్పాటు చేయాలి, అలాగే అతివేగంగా వెళ్లే వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.ప్రజలకు రహదారి భద్రతా నియమాలపై అవగాహన కల్పించాలి, అలాగే రహదారి భద్రతా నియమాలను పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. పాఠశాలల దగ్గర భద్రత పెంచాలి: పాఠశాలలు, కళాశాలల దగ్గర ట్రాఫిక్ పోలీసులను నియమించాలి, అలాగే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి. రహదారులను గుంతలు, దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మతు చేయాలి. అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి: ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

### ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటాం..... ఎస్ఐ నాగుల్ మీరా



ప్రజలందరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించడం, అతివేగాన్ని నియంత్రించడం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం వంటి చర్యలు తీసుకోవడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చు అని చింతకాని ఎస్ఐ ఎస్.కె నాగుల్ మీరా అన్నారు.

# అర్హత కలిగిన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు తక్షణమే మంజూరు చేయాలి

- కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో వర్కర్స్ ను పెంచి పారిశుద్ధ పనులు చేపట్టాలి
- 20 తేది దాటినా ఎక్కడ కనిపించని మొక్కలు నాటే కార్యక్రమం
- సీజనల్ వ్యాధుల పట్ల అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలి
- మాజీ కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– ఈనెల 23న కొత్తగూడెం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేయనున్నట్లు కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగూడెం ప్రజల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు ఈ నిరసన చేపడుతున్నట్లు తెలిపారు. కొత్తగూడెంలో అర్హులైన నిరుపేదలకు వెంటనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఆమె కోరారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో పారిశుద్ధ్య పనులపై దృష్టి సారించాలన్నారు. రోడ్డు పక్కన పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి, డ్రైనేజీలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించాలన్నారు. వర్షపు నీరు నిలిచిన చోట బ్లీచింగ్ చల్లి దోమల నివారణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ లో వేయాలన్నారు. జూన్ 20వ తేదీ దాటిన కొత్తగూడెంలో ఎక్కడ కూడా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టిన దాఖలాలు లేవన్నారు. గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ హరితహారం పథకాన్ని ఓ దీక్షలాగా చేపట్టారని గుర్తు చేశారు. పరిసరాల పరిరక్షణతో పాటు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని సూచించారు.

# కొల్లి ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – హైదరాబాదు లోని ప్రజా భవన్‌లో కొల్లి ఫౌండేషన్ చైర్‌పర్సన్ కల్పన చౌదరి తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న పలు సేవా కార్యక్రమాల గురించి డిప్యూటీ సీఎం కు వివరించారు. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు, మహిళ సాధికారత వంటి సమాజానికి అత్యంత అవసరమైన రంగాల్లో కొల్లి ఫౌండేషన్ చేస్తున్న కృషిని డిప్యూటీ సీఎం అభినందించారు. "ఇవి సమాజ మార్పుకు దోహదపడే సేవా కార్యక్రమాలని, ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవ, కృషికి ప్రభుత్వం తరపున భవిష్యత్తులో తప్పక సహకారం అందుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఫౌండేషన్ సభ్యులు, పలువురు కార్యకర్తలు కూడా హాజరయ్యారు.

# జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యున్ని కలిసిన రామన్నగుండెం రైతులు



అశ్వారావుపేట రూరల్, సూర్య (మేజర్ న్యూస్)– అశ్వారావుపేట మండల పరిధిలోని రామన్నగూడెం రైతులు కొంతమంది శుక్రవారం హైదరాబాదులో జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోతూ హుస్సేన్ నాయక్ ను కలిసి పలు సమస్యలు వివరించారు. ముఖ్యంగా రామన్నగూడెం గ్రామ పరిధిలోని 30,36,39 సర్వే నెంబర్లో ఉన్న వ్యవసాయ భూమికి సంబంధించిన అంశంపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, హైకోర్టు ఆదేశించిన నిబంధన ప్రకారం వెంటనే జాయింట్ సర్వే నిర్వహించి సంబంధి చిన బాధిత గిరిజన రైతులకు భూములను అప్పజెప్పాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎస్టీ జాతీయ కమిషన్ సభ్యులు జాటోతూ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ మీ సమస్యకు పరిష్కారం పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. జాటోతూ హుస్సేన్ నాయక్ ను కలిసిన వారిలో దిశ ఫౌండేషన్ సేవా సొసైటీ అధ్యక్షులు సాగర్, వైస్ చైర్మన్ బానోతు నంద నాయక్, రామన్నగూడెం గ్రామస్తులు మడకం నాగేశ్వరరావు, మడకం కన్నారావు, కోర్స శ్రీను,కోర్స నాగరాజు తదితరులు ఉన్నారు.

# ఇల్లందు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం



ఇల్లందు,సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన వందరోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం డ్రై డే.ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. దోమల నివారణకు ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా దోమల లార్వాల పెరుగుదలను నిరోధించడాని ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలి, మొదలగు వాటిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక మైనారిటీ జూనియర్ కాలేజ్ నందు కిచెన్ నుండి వెలువడే వ్యర్థ పదార్థాలను ఉపయోగిస్తూ వారి వద్ద ఎరువు తయారు చేయడానికి ఒక కంపోస్ట్ పిట్ ను తవ్వారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఇన్స్పెక్టర్ లాల్య, ఎన్విరాన్మెంట్ అధికారి తోపాటు మహిళా సంఘాల సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన సమావేశాలు





### హాజరైన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘు రాంరెడ్డి

చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని నందాతండా, ధన్‌బాద్, గౌతంపూర్, రుద్రంపూర్, పెనగడప గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఎంపీ రామ సహాయం రఘు రాంరెడ్డి హాజరయ్యారు.మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, పెదబాబు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ తదితర కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆత్మీయ సమావేశంలో ఎంపి మాట్లాడుతు కాంగ్రెస్ పథకాలను వివరించారు.రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేసి ఇంకా ముందుకు తీసుకుపోవడానికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో దగా పడ్డ తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టే విధంగా మేనిఫెస్టోను రూపొందించడమే కాక వాటిని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలియచేయడానికి సంతోషిస్తున్నామన్నారు. వివిధ వర్గాలను, సంఘాలను, సంస్థలను వ్యక్తులను సంప్రదించి, వారి సమస్యలను విశ్లేషించి ఓ తేజోవంతమైన, సమగ్ర సుస్థిర తెలంగాణాను అభివృద్ధి పరచే విధంగా ముందుకు వెళ్తున్నామన్నారు.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లోని ప్రతీ హామీని తప్పకుండా అమలుచేసి తెలంగాణ ప్రజల భవిష్యత్తును బంగారు బాటలో ముందుకు నడిపిస్తామని యావత్తు తెలంగాణ సమాజానికి హామీ ఇస్తున్నామని తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో చుంచుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంతోటి పాల్, సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, కాంగ్రెస్ నాయకుడు జేవీఎస్ చౌదరి, రైల్వే బోర్డు సభ్యులు వై శ్రీనివాస్ రెడ్డి, టెలికాం బోర్డు సభ్యులు బోదాసు కనకరాజు, ఆర్టీఏ బోర్డు సభ్యులు బాదర్ల జోషి, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎస్ పితాంబరం, కాంగ్రెస్ నాయకులు బాల పాసి, తలుగు అనిల్, రావి రాంబాబు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ శ్రేణులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, కార్యకర్తలు మహిళలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కోరం

### లోటుపాట్లు ఏమీ ఉండరాదని ఎమ్మెల్యే హుకుం



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– నేడు ఇల్లందు పట్టణంలో జరగనున్న కాంగ్రెస్ భారీ బహిరంగ సభ ఏర్పాట్లను ఎమ్మెల్యే కోరం కనకయ్య పరిశీలించారు.స్థానిక సింగరేణి కాలరీస్ హై స్కూల్ గ్రౌండ్‌లో జరిగే ఈ సభలో ఎలాంటి లోటుపాట్లు ఉండరాదని కార్యకర్తలకు హుకుం జారీ చేశారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల ప్రజలు, కార్యకర్తలు హాజరవుతారనీ, పేద,బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ కార్యక్రమాల గురించి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వివరిస్తారని ఆయన అన్నారు. అదేవిధంగా ఆయా మండలాల్లోని పార్టీ బాధ్యులు, ప్రజా నాయకులు భారీ ఎత్తున జన సమీకరణ చేయాలని పిలుపునిచ్చారు.ఈ బహిరంగ సభ స్థల పరిశీలన కార్యక్రమంలో ఇల్లందు డీఎస్పి చంద్రబాబు, సిఐ బత్తుల సత్యనారాయణ, పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, డి శివకుమార్, చిల్లా శ్రీనివాస్, ఎర్రసంగి ఎంకన్న, సైదా మియా తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ అడ్మిషన్ల దోస్త్ గడువు తేది పొడగింపు

### ప్రిన్సిపల్ వై. చిన్నప్పయ్య



ఇల్లందు, సూర్య(మేజర్‌న్యూస్)– 'తెలంగాణ ప్రభుత్వ ఉన్నత విద్యా మండలి' 2025 26 విద్యార్థి సంవత్సరం దోస్త్ ప్రథమ సంవత్సర అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా మూడో ఫేజ్ గడువును ఈనెల 25వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇల్లందు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఏజెన్సీ ప్రాంతంలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు నేటి వరకు అనేక గ్రామాలలో డిగ్రీ ప్రవేశాల కోసమై దోస్త్ ఆన్లైన్ ఇంకా చాలామంది విద్యార్థులు ఆన్లైన్ చేసుకోలేదని కావున ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి కూడా వినియోగించుకోవాలని కోరారు. విద్యార్థులు తమ సమీప ప్రాంతంలో ఉన్న మీ సేవలో ఆన్ లైన్ చేసుకోవాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇల్లందులో దోస్త్ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ఉచితంగా చేసే అవకాశం కలదని, ఈ ప్రాంత విద్యార్థులు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ప్రిన్సిపల్ తెలిపారు.

# ఈనెల 26న శ్రీశ్రీశ్రీ కనకాల కట్ట మైసమ్మ అమ్మవారి బోనాల జాతర

### ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించిన మల్లెల ఉషారాణి



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో కుమ్మరి బోనాల జాతర శ్రీశ్రీశ్రీ కనకాల కట్ట మైసమ్మ అమ్మవారి బోనాల జాతర ఈనెల 26 న హైదరాబాద్ కనకాల కట్ట మైసమ్మ గుడి లోయర్ ట్యాంక్ బండ వద్ద నిర్వహించనున్నారు. ఈమేరకు తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మల్లెల ఉషారాణి ఆధ్వర్యంలో బోనాల జాతర ఆహ్వాన పత్రికలను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆమెడ రేణుక,మండల అధ్యక్షుడు పోరండ్ల రామనర్సయ్య ,మండల మహిళా అధ్యక్షురాలు రమ, మండల నాయకులు ఆమెడ నాగభూషణం, సాంబయ్య, భాస్కరు, ఉమా పాల్గొన్నారు.

# డిజిటల్ సేవలు భక్తులు వినియోగించుకోవాలి

## భద్రాచలం దేవస్థానం ఈవో రమాదేవి




**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)–** శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం భక్తుల సౌకర్యార్థం డిజిటల్ సేవలను మరింత మెరుగుపరచదలచి ఫెడరల్ బ్యాంక్ వారి సౌజన్యంతో భక్తులు అతి సులభంగా దర్శన, ప్రసాద టికెట్ టోకెన్లు స్వీకరించటానికిగాను ఆలయ లడ్డు కౌంటర్ల దగ్గర కియాస్కీ మిషన్లను అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నం జరుగుతున్నది. త్వరలోనే భక్తులు ఈ సేవలో వినియోగించుకోవచ్చని ఆలయ కార్య నిర్వహణాధికారి ఎల్ రమాదేవి తెలియజేశారు.కియోస్క్ మిషన్ ప్రదాన కార్యక్రమంలో ఫెడరల్ బ్యాంక్ రీజినల్ హెడ్ జయప్రకాశ్, ఫెడరల్ బ్యాంక్ ఖమ్మం బ్రాంచ్ హెడ్ శ్రీనివాసరావు, ఆలయ ఈఈ రవీంద్రనాథ్, ప్రధాన అర్చకులు రామం, పారాయణ దారు ఎస్టీజి అంతర్వేది కృష్ణమాచార్యులు పాల్గొన్నారు..

# సేవాలాల్ సేన మహాసభలను విజయవంతం చేయండి




**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)** – సేవాలాల్ సేన మహాసభలను విజయవంతం చేయాలని సేవాలాల్ సేన రాష్ట్ర కోకన్వీనర్ హుస్సేన్ నాయక్ పిలుపునిచ్చారు.శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడారు.మండల కేంద్రంలో సేవాలాల్ సేన మండల అధ్యక్షులు పరమేష్ నాయక్ ఆధ్వర్యంలో పాత కమిటీలను రద్దు చేస్తూ కొత్త కమిటీలను ఏర్పాటు చేయాల్సిందిగా, స్థానిక సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ యువసేన మండల అధ్యక్షుడు కుమార్ నాయక్. రాష్ట్ర నాయకులు నగేష్ నాయక్ రాజా. వంశి. నియోజకవర్గ ఇన్చార్జి. చందర్ నాయక్. సైదులు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీలో ఎమ్మెల్యేకు పాయం వెంకటేశ్వర్లు నిరసన సెగ!



**బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)** – బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది.సారపాక గ్రామంలో గత 15 రోజుల నుండి త్రాగునీరు రాకపోవడంతో గ్రామస్తులు నానా అవస్థలు పడుతున్నామని ఎమ్మెల్యేకు తెలియజేసినప్పటికీ త్రాగునీటి సమస్యను తీర్చలేదని ఖాళీ బిందెలతో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును చుట్టుముట్టిన మహిళలు నిరసన వ్యక్తం చేశారు.ఇందిరమ్మ రాజ్యంలో మంచినీళ్లు కరువయ్యాయని మహిళలు ఆరోపించారు .సమాచారం అందుకుని సంఘటనా స్థలానికి చేరుకున్న మీడియా ప్రతినిధులపై ఎమ్మెల్యే అనుచరుల దౌర్జన్యం .వీడియోలు చిత్రీకరిస్తున్న మీడియా ప్రతినిధుల సెల్ ఫోన్‌లను లాక్కున్న ఎమ్మెల్యే అనుచరులు.

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

## విద్యా హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలుపరచాలని ఎఐఎస్ఎఫ్ డిమాండ్

## ప్రభుత్వం ప్రైవేటు విద్య సంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలి

## ఎంఈఓ కు వినతిపత్రం అందించిన ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వంశీ



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) :** మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ డిమాండ్ చేసారు.ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్య హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని,అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలిని మండల విద్యాశాఖ అధికారి బానోత్ జుంకీలాల్ ను కోరారు.ప్రయివేట్ విద్యాసంస్థల్లో స్టేషనరీ అమ్మకాలపై చర్యలు తీసుకోవాలిని,విద్యా సంవత్సరం పునః ప్రారంభమైనందున ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి తక్షణమే పాఠ్యపుస్తకాలు, యూనిఫాం లను విద్యార్థులకు అందజేయాలని డిమాండ్ చేసారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు నమమాత్రంగానే ఉన్నాయ న్నారు. పలు గ్రామాలలో సరిపడ తరగతి గదులు లేక విద్యార్థుల అవస్థలు పడుతున్నారని తెలిపారు. మండల అధికారులు స్పందించి మండలంలో వసతులు లేని పాఠశాలలను గుర్తించి సమస్యలను పరిష్కరించాలని వంశీ కోరారు.ఈ కార్యక్రమంలో పునీత్ కుమార్, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

# టియుసిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి







మహాసభల గోడ ప్రతులను ఆవిష్కరించిన ఎదులాపురం గోపాలరావు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** టియుసిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎదులాపురం గోపాలరావు పిలుపునిచ్చారు. శుక్రవారం భవన నిర్మాణ కార్మికుల అడ్డాఆటో అడ్డాల వద్ద కార్మికులతో కలిసి టియుసిఐ రాష్ట్ర మహాసభలకు చెందిన గోడ ప్రతులను ఆవిష్కరించి పంపిణి చేసారు. గోపాలరావు మాట్లాడుతూ ఈనెల 21,22 తేదీల్లో నిజామాబాద్ పట్టణంలో జరుగుతున్న టియుసిఐ తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులను కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అనేక రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాట కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. శని,ఆదివారాల్లో జరిగే మహాసభలలో రాష్ట్ర వ్యాప్తంగా కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్దేశించుకోవడం జరుగుతుందన్నారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సవరణ పేరిట కార్మికులను పెట్టుబడిదారులకు బానిసలు చేసే విధానాలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సభలకు తెలంగాణలోని ఆటో, హమాలి, బీడీ, మున్సిపల్,భవన నిర్మాణరంగం, గ్రామపంచాయతీ, మధ్యాహ్న భోజనం, మిషన్ భగీరథ, ఆశ,అంగన్వాడి తదితర రంగాల నుండి కార్మికులు పాల్గొంటున్నారని తెలిపారు. కనీస వేతనాల చెల్లింపు చట్ట ప్రకారం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ధరలకు అనుగుణంగా వేతనాలను సవరించవలసిన ప్రభుత్వాలు 12 సంవత్సరాలు నుంచి కనీస వేతనాలను జీవోలను విడుదల చేయకపోవడం దారుణమైన విషయమని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాయల సిద్ధు, గంధం చంటి, నిమ్మటూరి మహేష్, తేజ, మంగిలాల్, దస్రు, హుస్సేన్, నవీన్, నరేంద్ర, అరుణ్, సర్వయ్య, నరసింహనాయక్, పూర్ణయ్య, రాంబాబు, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు ఐదు ఎకరాల స్థలం సేకరణ జరుగుతుంది

## అందుబాటులోకి తీసుక వస్తాను...

## ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు...



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్ )–** క్రీడాకారులకు ఐదు ఎకరాల స్థలం సేకరించబోతున్నామని త్వరలోనే అందుబాటులో తీసుకువస్తామని డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఒలంపిక్ డే సందర్భంగా ఈనెల 18 న పాల్వంచలో ప్రారంభించిన ఒలంపిక్ డే రన్ 19న గురువారం నాటికి దమ్మపేటమండల కేంద్రానికి చేరుకుంది.అక్కడినుండి ప్రారంభించబడిన డే రన్ తిరిగి 20వ తేదీ శుక్రవారం ఉదయం భద్రాచలం చేరుకున్నారు.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు క్రీడాకారులతో కలిసి ప్రజ్వల జ్యోతిని వెలిగించారు.అనంతరం తెల్ల వెంకటరావు మాట్లాడుతూ, భద్రాచలంలో త్వరలో ఒక 400 మీటర్ల అథ్లెటిక్స్ ట్రాక్ కోసం ఐదు ఎకరాలకు సేకరణజరుగుతుందని, త్వరలో ఆ ట్రాక్ నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని యువత చెడు వ్యసనాలను విడసి క్రీడల వైపు తిరగాలన్నారు. ఐ,టీ,డీఏ,పిఓ బి, రాహుల్ మాట్లాడుతూ భద్రాచలం పరిసర ప్రాంతంలో గిరిజన క్రీడాకారులు అద్భుతంగా రానిస్తున్నారని వారికి తమ సహకారం ఉంటుందని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పథకాలు మన జిల్లాకు మన ప్రాంతానికి మంచి పేరు తేవాలనిఆయన కోరారు. భద్రాచలం ఏఎస్పి, విక్రమ్ కుమార్ సింగ్ మాట్లాడుతూ యువత గంజాయి లాంటి చెడు వ్యసనానికి పోయి తమ భవిష్యత్తు పాడు చేసుకోవద్దని , యువతకు మంచి భవిష్యత్తు ఉందని జీవితాలు నాశనం చేసుకోవద్దని తమ తల్లిదండ్రులకు, చదువు నేర్పిన గురువులకు పిల్లలు మంచి పేరు తెచ్చి పెట్టాలని ఆయన సూచించారు.. భద్రాచలం పట్టణాన్ని గంజాయి రహిత పట్టణంగా మార్చాలని యువతని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ చైర్మన్ కే, మహిధర్ చీఫ్,నాగ సీతారాములు,వైస్ ప్రెసిడెంట్ వై,వెంకటేశ్వర్లు జాయింట్ సెక్రెటరీ పి,నాగేంద్రబాబు భద్రాచలం కన్వీనర్ గిరి ప్రసాద్, జిల్లా టెన్నిస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు దాట్ల రాజు,జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ట్రెజరర్ కుంచాల రమేష్, ఉదయ్ కుమార్, శ్వేత దుర్గారావు, ఎర్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఐటిడిఏ గిరిజన మ్యూజియం సందడే.. సందడి..





**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** ఐటిడిఏ గిరిజన మ్యూజియం ఏర్పాటు చేసిన నాటి నుండి ఇప్పటివరకు సందర్శకుల రాకడ తగ్గలేదని ఏజెన్సీ గిరిజనుల సంప్రదాయాల అలవాట్లను ఆశ్చర్య వ్యవహారాలను తిలకించడానికి నలు దిశల నుండి పిల్లలు, కుటుంబాల తో దర్శించుకోవడం ఆనందాన్ని కలిగిస్తుందని ఐటీడీఏ పీవో బి, రాహుల్ అన్నారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, అలవాట్లు,రాబోయే తరానికి తెలిసే విధంగా ఐటిడిఏ ప్రాంగణంలో ట్రైబల్ మ్యూజియంనుఏర్పాటు రాబోయే తరానికి గిరిజన అలవాట్లు బ్రతికే ఉంటాయని గిరిజనుల సంప్రదాయాలు ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని ఆయన సూచించారు.ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో నలుమూలల నుండి రోజు ఏదో ఒక ప్రాంతం నుండి మ్యూజియంకు సందర్శకుల తాకిడి ఎక్కువ అవుతుందని అన్నారు..ఈ క్రమంలో శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం, బాబు క్యాంపు జిల్లా పరిషత్తు పాఠశాల టీచర్స్150 మంది విద్యార్థులతో కలిసి గిరిజన మ్యూజియం ను సందర్శించడానికి చూసి మురిచిపోయానన్నారు. వారికి ప్రత్యేక ప్యాకేజీ నిర్ణయించి అవకాశం కల్పించామన్నారు. ఉపాధ్యాయులు మ్యూజియంలోని కళాఖండాలు గిరిజన సంప్రదాయ అలవాట్లను చూసి ఆనంద వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు.మ్యూజియం ప్రాంగణంలోని పాత ఇండ్లు, సెల్ఫీ పాయింటు, ప్రాంగణం ముందు ప్రతి ఒక్కరూ సెల్ఫీ ఫోటోలు తీసుకొని ఆనందిస్తున్నారని అన్నారు. ప్రాంగణం ముందు చిన్నపిల్లల కోసం ఏర్పాటుచేసిన వివిధ రకాల క్రీడలను పిల్లలు ఎంతో సంతోషంగా కేరింతలు కొడుతూ ఆడుకుంటు న్నారని, సరదాగా బోటింగ్ చేసే పిల్లల ఆనందానికి అవధులు లేవని అన్నారు. బాక్స్ క్రికెట్ ఆడే పిల్లలకు సమయం సరిపోవడం లేదని, ఉదయం నుంచే బాక్స్ క్రికెట్ ఆడడానికి పిల్లలు ప్రోత్సహించాలని ఆయన సూచించారు.అడ్వాన్స్ బుకింగ్ చేసుకుంటున్నారని, ఉదయం 10 గంటల నుండే మ్యూజియం ప్రాంగణమంతా సందర్శకుల రాకతో సందడిగా ఉంటుందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి, మాధవి, మణి కుమారి, పాఠశాల హెచ్ఎం నీరజ, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా తిరుమలాయపాలెం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

**-ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా జర్నలిస్టులు పనిచేయాల్సిన బాధ్యత ఉందన్న ఎంపీడీవో సిలార్ సాహెబ్.**

**-జర్నలిస్టు వృత్తి కత్తి మీద సాము లాంటిదని కొనియాడిన ఎస్సై కూచిపూడి జగదీష్.**

**-సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేయడమే జర్నలిజం.. ఏవో సీతారామరెడ్డి.**

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

అట్టహాసంగా ప్రెస్ క్లబ్ పరిచయ వేదిక మండలంలోని ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, విశిష్ట అతిథులు, జానపద గేయాల మధ్యన అంగరంగ వైభవంగా జరిగింది. తిరుమలాయపాలెం మండలం కేశవపురం క్రాస్ రోడ్ లోని అనుష గార్డెన్స్ లో ఇటీవల ఎన్నికైన నూతన ప్రెస్ క్లబ్ కమిటీ పరిచయ వేదిక మండల ప్రెస్ క్లబ్ ప్రధాన అధ్యక్షుడు పసలాది సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ అధికారులను, ప్రజా ప్రతినిధులను సాదరంగా వేదికపై ఆహ్వానించారు.. విశిష్ట అతిథుల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా

**మండల వ్యవసాయ అధికారి నా రెడ్డి సీతారామరెడ్డి ప్రసంగిస్తూ..**

జర్నలిస్టులు సమస్య పరిష్కారానికి ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి పని చేయడమే కాకుండా, జర్నలిస్టులందరు ఒక సమూహంగా ఏర్పడటం ఎంతో సంతోషదాయకమన్నారు. అనంతరం ఆయన నూతనంగా ఎన్నుకోబడిన ప్రెస్ క్లబ్ కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం

**మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిలార్ సాహెబ్ మాట్లాడుతూ..**

ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా జర్నలిస్టు లు పనిచేయాల్సిన బాధ్యత ఉందన్నారు. నిజాన్ని నిర్భయంగా వెలికి తీసే జర్న లిస్టులకు ఎప్పుడు తమ మద్దతు ఉంటుందని ఆయన అన్నారు. అనంతరం ఆయన ప్రెస్ క్లబ్ కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.

**ఎస్సై కూచిపూడి జగదీష్ మాట్లాడుతూ..**

జర్నలిస్టు వృత్తి కత్తి మీద సాము లాంటిది అని జర్నలిస్టు బాధ్యతతో పనిచేస్తేనే నిజాలు బయటకు వస్తాయని ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా జర్నలిస్టు పనిచేస్తారని ప్రతినిత్యం ప్రజా సమస్యలపై సృజనాత్మక స్టోరీలను అందిస్తూ మరుగున పడ్డ నిజాలను బయటకు తీయడం అది ఒక జర్నలిస్టుకే సాధ్యమని ఆయన కొనియాడారు.

**అనంతరం మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి సభ్యులు బెల్లం శ్రీనివాస్ మాట్లాడుతూ.....**

ప్రజా సమస్యలపై పోరాడే పాశుపతాస్త్రం. కలం కదిలించి, అక్షర అస్త్రాలను సంధించి.. ప్రజలకు తోడుగా, పచ్చని కెరీర్‌కు నీడగా నిలిచే ప్రొఫెషన్. చేపట్టిన వృత్తి.. వ్యక్తిగత వికాసానికే కాకుండా, పది మంది పురోగతికీ ఉపయోగపడాలన్న కోరిక ఉన్న వారికి సామాజిక స్పృహ, సృజనాత్మకతకు భాషా సామర్థ్యం, కష్టపడి పనిచేసే తత్వం తోడైతే ఉన్నత అవకాశాలకు కొదవలేదు అన్నారు సామాన్య ప్రజల రోజు వారీ సమస్యలకు పరిష్కారాన్ని చూపే నిజమైన వేదికలు. కేవలం సమాచారాన్ని అందించడమే కాకుండా.. అక్షరాలే అస్త్రాలుగా, మాటలే తూటాలుగా చేసుకొని ప్రజా సమస్యలపై పోరాడటంలోనూ, వారిని చైతన్యవంతుల్ని చేయడంలోనూ మీడియా కీలకపాత్ర పోషిస్తోంది. సమాజ హితాన్ని కాంక్షిస్తూ అక్షరాలతో అందరినీ ఆలోచింపజేసే అరుదైన అవకాశం జర్నలిజంలో పనిచేసేవాళ్ళకు మాత్రమే లభిస్తుంది.







ఈ కెరీర్ నిత్య నూతనం. ఈ నేపథ్యంలో యువత ముందు ఉత్తమ కెరీర్ .జర్నలిస్టులకు సామాజిక బాధ్యత తప్పనిసరిగా ఉండాలి. ప్రజా ప్రయోజనాలే పరమావధిగా భావించాలి. ఒత్తిళ్లకు, ప్రలోభాలకు లొంగని మనస్తత్వం అవసరం. మంచి కమ్యూనికేషన్, ఇంటర్‌పర్సనల్ స్కిల్స్ ఉండాలి. వార్తలు, వార్తల్లోని జీవరేఖను గుర్తించే నేర్పు ముఖ్యం. పాత్రికేయులు నిత్య విద్యార్థిగా మారాలి. ఎప్పటికప్పుడు జనరల్ నాలెడ్జ్ పెంచుకోవాలి. ఈ వృత్తిలో డెడ్‌లైన్లు ఉంటాయి కాబట్టి పొరపాట్లకు తావులేకుండా వేగంగా పనిచేయగలగాలి. క్షేత్రస్థాయిలో పనిచేసే జర్నలిస్టులు ఆరోగ్యాన్ని నూటికి నూరు శాతం కాపాడుకోవాలి. అన్నారు అనంతరం వివిధ పార్టీ నాయకులు మాట్లాడుతూ..ప్రతి జర్నలిస్టు తన ఉద్యోగాన్ని తన బాధ్యతలను సక్రమంగా నిర్వహించితే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని జర్నలిస్టుల సమస్యలపై ఎప్పుడు పోరాటం చేస్తూనే ఉండాలన్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ కమిటీకి ముందుండి సహాయ సహకారాల అందించిన బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు బానోత్ రవి కి ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు ప్రజా సంఘాల నేతలు మేధావులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు పట్టాలు పంపిణి

**-కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు సమావేశ కార్యక్రమం లో పాల్గొన్న పొంగులేటి**

**కల్లూరు సూర్య న్యూస్ జూన్ 20 :**



పట్టణం లో గల డి యన్ సి ఫంక్షన్ హాల్ లో మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సమావేశం లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు లు మాట్లాడుతూ అహ్మదాబాద్ విమాన ప్రమాదం లో మరణించిన మృతులకు ప్రగాఢ సానుభూతి మౌనం పాటించారు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్యులు బట్టి తుమ్మల పొంగులేటి సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో ఈ సత్తుపల్లి నియోజకవర్గం లో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులు గల పేద ప్రజలకు అందించుకున్నామని తెలిపారు అనంతరం కల్లూరు మండలం లో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు కు పట్టాలు పంపిణి చేశారు తెలంగాణ రాష్ట్ర%శీ% లో రానున్న సర్పంచ్ ఎంపీటీ సీ జడ్పీటీసీ ఎన్నికల్లో బలమైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను బరిలో ఉంచాలని ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్త ఒక సైనికుడిలా పని చేసి కాంగ్రెస్ పార్టీ గెలుపు కు కృషి చెయ్యాలి అని తెలిపారు ఎటువంటి వర్గ విబేధాలు లేకుండా కాంగ్రెస్ పార్టీ అబ్యర్థిని గెలిపించుకోవాలని రానున్న స్థానిక ఎన్నికల్లో ఎదురు కోవలిసిన పరిస్థితులను పలు సూచనలు సలహాలు ను తెలియజేసారు కాంగ్రెస్ ప్రభుత్వం అందించిన పథకాలు ప్రజలకు ప్రతి గడప, గడప కు తెలియజేయాలని అని సూచించారు అదేవిదంగా ఈ సమావేశం లో పలు విషయాలు పై మాట్లాడి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమం లో సత్తుపల్లి కల్లూరు ఏ యం సీ లు చైర్మన్ లు వైస్ చైర్మన్ లు డైరెక్టర్ లు సొసైటీ డైరెక్టర్ లు కల్లూరు మండల పట్టణం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళా యూత్ యన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు.

# కలెక్టర్ అనుదీప్‌కు డాక్టర్ మురళి, పీఆర్ఓ శ్రీనివాస్ శుభాకాంక్షలు



**ఖమ్మం (సూర్య బ్యూరో):** తెలంగాణ హాస్పిటల్ న్యూరో సర్జన్ డాక్టర్ మురళి, పీఆర్ఓ దాసరి శ్రీనివాస్ శుక్రవారం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన అనుదీప్ ను కలెక్టరేట్లోని తన చాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. విధి నిర్వహణలో సవాళ్ళను ఎదురించి, మంచి పాలనను ప్రజలకు అందించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో ముందుండాలని కోరారు.



# సహకార బ్యాంక్ మహాజనసభ

**సూర్య ప్రతినిధి ఖమ్మం**

జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఖమ్మం 127వ మహాజనసభ శుక్రవారము,ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అధ్యక్షులు దొండపాటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన బ్యాంకు ప్రధాన కార్యాలయం టీఎస్ ప్రసాద్ సమావేశ మందిరం నందు ఏర్పాటు చేసి నిర్వహించుట జరిగినది. ఈ మహాజనసభ నందు గత మహాజనసభ తీర్మానాలను ధ్రువీకరించి గత సంవత్సరపు వార్షిక నివేదికను, 31.03.2025 వరకు ఐన ఖర్చులను, 2024-25 సం॥ఎనకు వచ్చిన లాభములను కేటాయింపులు చేయుట,ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో అందిస్తున్న సేవలకు అనుగుణంగా బ్యాంక్ బైలాను సవరించిన విషయాలనీటిని మహాజన సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించినారు. ఈ మహాజన సభ నందు చరిత్రలో ఎన్నడు లేని విధంగా 2024-25 సం॥ఎ వచ్చిన లాభములలో సంఘములు బ్యాంకు నందు పెట్టిన షేర్ క్యాపిటల్ పై 6% వడ్డీ చెల్లించుటకు తీర్మానం చేయుట జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ సీఈఓ యన్. వెంకట ఆదిత్య,ఖమ్మం జిల్లా డి.సి.ఓ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డి. సి., జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెడ్ అధికారులు,పాలకవర్గ సభ్యులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ అధ్యక్షులు,




సహకారేతర అనుబంధ సంఘ అధ్యక్షులు, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో యువత పాత్ర ఎంతో కీలకం

## – రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివచరణ్ రెడ్డి





**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

రాజకీయాల్లో యువత పాత్ర ఎంతో కీలకమని రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నుండి మయూరి సెంటర్ లోని రాజీవ్ గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి, స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జిల్లా ఎక్స్టెండెడ్ ఎక్స్ క్యూటివ్ సమావేశం సుమారు 300 మంది జిల్లా, అసెంబ్లీ, మండల,కార్యకర్తలతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. మన పని మనం చేసుకు పోవాలని పార్టీ తన పని తాను చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిపోతే అయినా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమంలో ఏ మాత్రం రాజీ పడకుండా అనుకున్న విధముగా అన్ని వాగ్దానాలు అమలు చేసుకుంటూ పోతుందని అన్నారు.ప్రతిపక్ష పార్టీ అదే పనిగా కాంగ్రెస్ పై బురద జల్లే ప్రయత్నం చేస్తుందని దాన్ని మనం గ్రామ స్థాయిలో తిప్పి కొట్టాలని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ మాట్లాడుతూ... రాబోవు లోకల్ బాడీ ఎన్నికల్లో క్రియాశీలక పాత్ర పోషించి ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు అత్యధిక మెజారిటీ తో గెలుపొందేలా కృషి చేయాలని అన్నారు. సీనియర్ల సలహాలు సూచనలతో నూతన కార్యవర్గం ముందుకు పోతున్నదని ఆయన స్పష్టం చేశారు.ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మారుమూల ప్రాంతాల్లో కి తీసుకెళ్లి పూర్తి స్థాయిలో గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు.రాబోవు ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ పటిష్టంగా ఉన్న దగ్గర యువజన కాంగ్రెస్ కే అత్యధిక సీట్లు వచ్చే విధంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వంతో కొట్లాడదామని అన్నారు.జిల్లా ఇంచార్జ్ దీపక్ ప్రజ్ఞ మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి రావడానికి యువజన కాంగ్రెస్ ఒక ఫ్లాట్ ఫామ్ వంటిదని అన్నారు. కష్టపడి పని చేసే వారికి పదవులు వాటంతట అవే వస్తాయని అన్నారు. యువజన కాంగ్రెస్ లో కొత్త పాత ఏమీ లేదని ఎవరికీ ఏ సాయం కావాలి అన్నా జిల్లా ఇంచార్జీ గా ఎప్పుడు అందుబాటులో ఉంటానని అన్నారు.ప్రతి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పని చేసి మీరు చేసిన పని గుర్తు పెట్టుకునేలా చేసుకోవాలని అన్నారు. సోషల్ మీడియా ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా చేసిన ప్రతి పని దాని ద్వారా రాష్ట్ర నాయకులు తెలిసే విధముగా సర్క్యులేట్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కుమార్,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, ఖలీల్ పాషా, బెజ్జం గంగాధర్, భానోత్ కోటేష్, మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల మహేష్, క్రాంతి,బెల్లంకొండ శరత్,రాధాకృష్ణ, ఉత్తేజ్, భూక్యా భద్రం, కార్తీక్, అసెంబ్లీ నియోజక వర్గ అధ్యక్షులు, మండల అధ్యక్షులు , యువజన కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# నూతన కలెక్టర్‌ను కలిసిన పసుమర్తి , బృందం



**కల్లూరు సూర్య న్యూస్**

**జూన్ 20 :** నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ను శుక్రవారం తన ఛాంబర్ లో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం అధ్యక్షులు మేళ్ళచెరువు వెంకటేశ్వరరావు చిన్న కృష్ణారావు సోమా తల్లాడ రమేష్ (ఏ యం సీ ఉపాధ్యక్షులు) మన్నెం కృష్ణ కైలాసపు వేణుగోపాల్ ఛాంబర్ నగేష్ కల్లూరు ఆర్యవైశ్య మండల అధ్యక్షులు ఎలమర్తి కిరణ్ తదితరులు కలిసి కలెక్టర్ ను శాలువాల తో ఘనంగా సన్మానం చేశారు.

# జాల శ్రీనివాస్ పదవి పట్ల పలువురు హర్షం



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

పర్యావరణం అటవీ మరియు వాతావరణ మార్పులు అభివృద్ధి మండలి వైస్ వైస్ చైర్మన్ గా ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం మద్దులపల్లిగ్రామానికి చెందిన జాలే శ్రీనివాస్ నియమితులయ్యారు. ఢిల్లీలో జాతీయ మండల అధ్యక్షుడు రాహుల్ ద్వివేది జాల శీను యాదవ్ ను నియవిస్తూఉత్తర్వులు జారీ చేశారు. జాలి శ్రీనుకు పదవి రావడం పట్ల బిజెపి సీనియర్ నాయకులు పోలూరి రామచంద్రయ్య. భాగం రంగారావు. భూక్యా శ్రీనివాస్. కామేపల్లి మండల బిజెపి అధ్యక్షుడు జరుపల రామారావు తదితరులు హర్షం వ్యక్తంచేశారు

# ఏదులాపురం జెడ్ పి హెచ్ ఎస్ మరియు ఎం పి పి ఎస్ స్కూల్ లో పర్యటించారు

## –ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

శుక్రవారం ఏదులాపురం మున్సి పాలిటీ పరిధిలోని ఏదులాపురం ప్రభుత్వ పాఠశాల జెడ్ పి హెచ్ ఎస్ మరియు ఎం పి పి ఎస్ స్కూల్ లో పర్యటించి విద్యార్థిని, విద్యార్థుల సమస్యలు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను అడిగి తెలుసు కున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్ లకు ధీటుగా తమ పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు కూడా ఉండాలని వారికి స్కూల్ ఐడి కార్డ్స్,టైలు మరియు బెల్ట్ కావాలని భూక్యా సురేష్ నాయక్ దృష్టికి తేగా వెంటనే స్పందించి విద్యార్థిని, విద్యార్థులకు పైన తెలిపిన సామాగ్రి మొత్తం 360 మంది పిల్లలకు తన సొంత నిధులతో ఒక వారం రోజుల్లో అన్ని సమకూరుస్తానని,ప్రైవేట్ స్కూల్ లకు ధీటుగా సానుకూలంగా స్పందించి వెంటనే టై,బెల్ట్ మరియు ఐడి కార్డ్స్ తయారీ దారుణ్ణి పాఠశాలకు పిలిపించి పిల్లల కోరికలు నెరవేరుస్తానని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.అలాగే ప్రభుత్వం ప్రవేశపెడుతున్న మధ్యాహ్న భోజనం తయారీ మరియు వాటి నాణ్యత స్వయంగా కలియ తిరిగి వంటలను పర్యవేక్షించి పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులకు కోరిన భూక్యా సురేష్ నాయక్. సానుకూలంగా స్పందించినందుకు పాఠశాల ఉపాధ్యాయుని ,ఉపాధ్యా యులు మరియు వారి కోరిక నెరవేర్చబోతున్న పిల్లలు భూక్యా సురేష్ నాయక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# బంక్ యజమానులు నాణ్యత ప్రమాణాలు పాటించాలి

## డీఎస్ఓ చందన్ కుమార్



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

పెట్రోల్ బంక్ యజమానులు నాణ్యత ప్రమాణాలను పాటించాలని డిఎస్ఓ చందన్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన ఖమ్మం రూరల్ మండలంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల ముద్దులపల్లి గ్రామపంచాయతీ లోని స్తంభాద్రి పెట్రోల్ బంక్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన బంకుకు సంబంధించిన రిజిస్టర్ లను తనిఖీ చేశారు. తర్వాత వినియోగదారుల అవసరార్థం కోసం వినియోగించే త్రాగునీరు, గాలి మిషన్లను, మరుగుదొడ్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెట్రోల్ బంక్ యజమానులు నాణ్యత ప్రమాణాలను పాటించాలని, అంతేకాకుండా వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పెట్రోల్ బంక్ నిర్వాహకులు ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా ఉంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ సమ్మయ్య, డిటి సివిఎస్ విజయబాబు, నాగలక్ష్మి, పెట్రోల్ బంక్ యజమాని పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం పై అవగాహనా



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

లంకసాగర్ పిహెచ్ సి పరిధిలోని గ్రామాలలో ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులపట్ల అవగాహన కల్పించారు. పెనుబల్లి బీసీ కాలనీ లో డాక్టర్ కిరణ్ కుమార్ గ ఫ్రైడే డ్రై డే గురించి వివరించారు. ఈ సీజన్ లో సీజనల్ వ్యాధులు ద్వారా దోమల ద్వారా వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమల లార్వాను పరీక్షించడం...డీ వాటర్ చేయడం ద్వారా నివారణ చేపట్టగలరని తెలిపారు.ఈ కార్యక్రమం పీహెచ్ సి సిబ్బంది హెచ్ ఈ ఓ శ్రీనివాస్, ఆరోగ్య పర్యవేక్షకులు బి. నాగేశ్వరావు, అలేఖ్య, సెక్రటరీ ముస్తఫా, ఏఎన్ఎం లు బేగం, కృష్ణ కుమారి, రాణి, ఆశలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు ఫైల్స్ క్లియర్ చేయాలి ....



**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి**

**-కలెక్టరేట్ పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**-విధులకు సకాలంలో హాజరు కావాలి**

**-ఏఐ టూల్స్ వంటి ఆధునిక సాంకేతికతను అధికారులు అంది పుచ్చుకోవాలి**

**-కలెక్టరేట్ రెవెన్యూ సిబ్బంది పని తీరుపై వివిధ సెక్షన్ల అధికారులు, సిబ్బందితో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు ఫైల్స్ క్లియర్ చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి కలెక్టరేట్ రెవెన్యూ సిబ్బంది పని తీరుపై వివిధ సెక్షన్ల అధికారులు, సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కలెక్టరేట్ లో పని చేసే సిబ్బంది మొత్తం ఒక బృందంగా పని చేస్తేనే మంచి ఫలితాలు వస్తాయని, ప్రజలకు, అధికారులకు మంచి వారధిగా సిబ్బంది పని చేయాలని అన్నారు. సోమవారం వచ్చే ప్రజావాణి దరఖాస్తులు, ముఖ్యమంత్రి కార్యాలయం, మంత్రుల దగ్గర నుంచి వచ్చే ప్రజావాణి దరఖాస్తులు నెలల తరబడి పెండింగ్ పెట్టడానికి వీలు లేదని, మన పరిధిలో సమస్య పరిష్కారం ఐతే వెంటనే చేయాలని, లేని పక్షంలో సంబంధిత కారణాలు తెలుపుతూ ఫైల్ క్లోజ్ చేయాలని, లబ్దిదారునికి ఎందుకు ఆ పని చేయలేక పోతున్నామో కారణాలతో కూడిన లేఖ రాయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి శాఖ తమ పరిధిలో పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్ పై రెగ్యులర్ గా సమీక్షలు నిర్వహించాలని అన్నారు. సమస్యలను పరిష్కరించే ధోరణితో అధికారులు,సిబ్బంది పని చేయాలని అన్నారు. కలెక్టరేట్ లో ఆఫీస్ సబార్డినేట్ నుంచి సూపరింటెండెంట్ వరకు అధికారులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని, సకాలంలో కార్యాలయానికి హాజరు కావాలని, అనుమతి తీసుకుని మాత్రమే సెలవుపై వెళ్లాలని అన్నారు. కలెక్టరేట్ లో పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత కల్పించాలని, కలెక్టర్ టాయిలెట్ ఎంత నీట్ గా మెయింటైన్ చేస్తామో పబ్లిక్ టాయిలెట్స్ కూడాను అలాగే మెయింటైన్ చేయాలని, టాయిలెట్స్ ఎవరు ఎప్పుడు క్లీన్ చేయాలో సిబ్బంది షెడ్యూల్ తయారు చేయాలని అన్నారు. కలెక్టరేట్ లో త్రాగునీటి సరఫరా ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రోటోకాల్ పకడ్బందీగా అమలు చేయాలని, సీఎం, మంత్రుల మీటింగ్, పబ్లిక్ ప్రోగ్రాం, జిల్లా స్థాయి సమీక్షలకు పాటించాల్సిన ప్రోటోకాల్, ఫుడ్, ఆహ్వానం, సౌండ్, మినిట్స్ తయారు చేయడంపై స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ తయారు చేసి,



ప్రతి అధికారికి వారి వారి బాధ్యతలు అప్పగించాలని అన్నారు. జిల్లా పరిపాలనలో ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ ను ఉపయోగించి సులువుగా పనులు ఏ విధంగా పూర్తి చేయగలుగు తామో వివరిస్తూ అధికారులకు త్వరలోనే వర్క్ షాప్ ఏర్పాటు చేస్తామని, భవిష్యత్తు లో ఏఐ టూల్స్ చాలా కీలక పాత్ర పోషిస్తాయని, ఆధునిక సాంకేతికతను అధికారులు అందిపుచ్చుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కలెక్టరేట్ విభాగాలకు చెందిన సెక్షన్ ఇంచార్జి లను పరిచయం చేసుకుని వారు నిర్వహిస్తున్న విధులపై పలు సూచనలు చేశారు. ఈ సమావే శంలో డిఆర్వో ఏ. పద్మ శ్రీ, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల సూపరిం టెండెంట్ లు, సంబంధిత అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# ఆరోగ్య సమాజానికి యోగా అద్భుత మార్గం- మాజీ ఎంపీ నామ

**-భారతీయ సంస్కృతికి ప్రపంచ గుర్తింపు తీసుకొచ్చిన యోగా - మాజీ ఎంపీ నామ.**

**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్:**



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుక్రవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. యోగా మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, శారీరకంగా మరియు మానసికంగా సమతుల్యం సాధించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. రోజువారీ జీవనశైలిలో యోగాసనాలు, ధ్యానం, శ్వాసాభ్యాసాలను అనుసరించడం ద్వారా ఒత్తిడి, ఆందోళనల నుంచి విముక్తి లభిస్తుందని వివరించారు. యోగా వ్యక్తిత్వ వికాసానికి, లోతైన ఆలోచనశక్తి పెంపునకు, శాంతి, సౌఖ్యం, ఐక్యతను అందించే శక్తిమంతమైన సాధన మని అభివర్ణించారు. పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతిరోజూ కనీసం ముప్పై నిమిషాలు యోగా చేయాలని సూచించారు. యువత దీన్ని జీవనశైలిలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. తన దినచర్యలో భాగంగా ప్రతి రోజు యోగా చేస్తానని నామ తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రత్యేక యోగా కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతలో చైతన్యం పెంచేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో యోగా కార్యక్రమాలను ప్రోత్సహించి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం కావాలని నామ ఆకాంక్షించారు.

# హైకేర్ హాస్పటల్ నూతన భవనాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి

**-హాస్పిటల్ ఐసియు యూనిట్ ని ప్రారంభించిన ఎంపీ రామ సహాయ రఘురామిరెడ్డి**







**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**

మధిర పట్టణంలో గత 09 సంవత్సరాలుగా అత్యున్నత వైద్య సేవలు అందించిన హైకేర్ హాస్పటల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ జంగా నవీన్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ జంగా ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో మధిర పట్టణంలో మార్కెట్ యాడ్ సమీపంలో నూతనంగా నిర్మించిన హాస్పటల్ భవనాన్ని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన చేతుల మీదగా రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. మరో ముఖ్యఅతిథిగా లోక్ సభ సభ్యులు ఎంపీ రామ సహాయము రఘురామరెడ్డి పాల్గొన్నారు. హాస్పిటల్ యాజమాన్యం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయిలో నిర్మించిన ఈ హాస్పటల్ భవనంలో పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అతి తక్కువ ఫీజు తో అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, కెవిఆర్



హాస్పిటల్ అధినేత డాక్టర్ కోటా రాంబాబు మార్కెట్ యార్డ్ చైర్మన్ బండారు నరసింహారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు తూమాటి నవీన్ రెడ్డి, దేవి శెట్టి రంగారావు యన్నం కోటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# IIT ర్యాంకర్ ఆదర్శ్ ను అభినందించిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

ఐఐటీలో ఆల్ ఇండియా2472 వ ర్యాంకు సాధించిన సామాజిక ఉద్యమ నేత లింగాల రవికుమార్ తనయుడు లింగాల ఆదర్శ్ ను తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందించారు ఈ సందర్భంగా ఆదర్శకు పొంగులేటి స్వీట్ తినిపించి ఆశీస్సులు అందజేశారు కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు

# ఉప ముఖ్యమంత్రిని కలిసిన ఉద్యోగ సంఘాలు



**సూర్య ప్రతినిధి ఖమ్మం**

ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ని ప్రజా భవన్ వద్ద కలసిన రాష్ట్ర ఉద్యోగ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు,రాష్ట్ర రెవిన్యూ అధికారుల సంఘ నాయకులు రవీంద్ర రెడ్డి, ఖమ్మం జిల్లా ఉద్యోగ జేఏసీ అధ్యక్షులు శ్రీ గుంటుపల్లి శ్రీనివాసరావు తదితరులు.

# ఇందిరమ్మ రాజ్యంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు...

### -రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### - పలు గ్రామాల్లో పర్యటించిన మంత్రి, ఎంపీ, -హై లెవెల్ వంతెన పనులను శంకుస్థాపన









**అన్నపురెడ్డిపల్లి/ చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-**

ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం దేనని రాష్ట్ర రెవెన్యూ -గృహ నిర్మాణ శాఖ, పౌర సంబంధాల సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ఖమ్మం ఎంపీ రామ సహా యం రఘు ంరాంరెడ్డి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తో కలిసి చంద్రగొండ అన్నుం పురెడ్డిపల్లి మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన చంద్రగొ ండ మండలంలోని తిప్పనపల్లి గ్రామంలో రూ 1.70 కోట్లతో నిర్మించిన సిసి రోడ్డు ను ప్రారంభించారు. అదే గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసి ఇంటి నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం చేశారు, చంద్రుగొండ-సీతాయి గూడెం గ్రామాల మధ్యలో రూ 3.22 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులను శంకుస్థాపన చేశారు. రూ 33 కోట్ల తో జరుగుతున్న సీతాయిగూడెం గ్రామ శివారులో ఉన్న వెంగళరావు ప్రాజెక్ట్ అలుగు నిర్మాణ పనులను పరిశీలించి నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అన్నపురెడ్డిపల్లి మండలంలోని మర్రిగూడెం గ్రామంలో 34 మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా, అట్ల వీర మోహన్ రావు లక్ష్మీ లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. పెంట్లం పంచాయతీలోని కంపగూడెం గ్రామ శివారులో రూ 3.25 కోట్ల వ్యయంతో హై లెవెల్ వంతెన శంకుస్థాపన చేశారు రాజాపురం గ్రామానికి చెందిన పలువురు రైతులు నరసాపురం రెవిన్యూ 18, ఊటుపల్లి 101, నామవరం 154, తెలిజర్ల 225 సర్వే నెంబర్లు రైతులకు వందల ఎకరాల భూమి పంట పండుతున్న భూమికి పట్టాలు లేక దశాబ్ద కాలం నుండి అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన వెంటనే రైతుల సమస్యను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్ కు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన పలు కార్యక్రమాల్లో మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్న పేదవారికి ఇల్లు మంజూరు చేసి 5 లక్షలు ఇస్తున్నామని, అర్హులైన ప్రతి పేదవాడికి విడతల వారీగా ఇల్లు ఇస్తామన్నారు. అశ్వరావుపేట నియోజకవర్గంలో 4500 ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నామన్నారు. రైతుల భూ సమస్యలన్నీ త్వరలోనే పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయ్ బాబు, ఐటీడీఏ పీవో రాహుల్, తెలంగాణ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, యువజన అధ్యక్షులు, జిల్లా అధికారులు మండల అధికారులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు

### -(TGANB) డైరెక్టర్ సందీప్ శాండిల్య






**ఖమ్మం (సూర్య బ్యూరో):**

మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరో (TGANB) డైరెక్టర్ సందీప్ శాండిల్య గారు అన్నారు. "అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినం" సందర్భంగా హైదరాబాదు నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పోలీస్ అధికారులతో తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరో (TGANB)డైరెక్టర్ సందీప్ శాండిల్య గారు మాటాడుతూ.. నషా ముక్త్ భారత్ అభియాన్ ఆధ్వర్యంలో ప్రతీ ఏడాది జూన్ 26వ తేదీన నిర్వహించే అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినాన్ని పురస్కరించుకుని జూన్ 20 నుంచి 26 వరకు వారం రోజుల పాటు రాష్ట్రా, జిల్లాల స్థాయిల్లో అవగాహన కార్యక్రమాలు, మాదక ద్రవ్య రహిత జీవనం కోసం యువతను, విద్యార్థులకు భాగం కల్పించడం, యోగా, ధ్యాన కార్యక్రమాలు, ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సెమినార్లు, వర్క్ షాప్ లు, ప్రతిజ్ఞా కార్యక్రమాలు, చిత్రలేఖన పోటీ, వ్యాసరచన పోటీలు, సైకిల్/ బైక్ ర్యాలీలు వంటి కార్యక్రమాలునిర్వహించేందుకు తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రస్తుత పరిస్థితులలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, దానివల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరికీ సమగ్ర అవగాహన అవసరమని అన్నారు . విద్యాలయంలో డ్రగ్స్ రహిత వాతావరణాన్ని నెలకొల్పడానికి తమ సహకారం ఎల్లవేళలా అందజేయాలని తెలిపారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం అనేది వ్యక్తిగతంగానే కాకుండా కుటుంబం, సమాజం మరియు దేశం పైన కూడా ప్రతికూల ప్రభావాన్ని కలిగిస్తుందని అన్నారు.తల్లిదండ్రులు ఇచ్చిన స్వేచ్ఛను విద్యార్థులు దుర్వినియోగం చేసుకోకుండా నైతిక విలువలు, సరైన జీవన శైలిని అలవర్చుకొని ఉజ్వల భవిష్యత్తుకు,విద్య పురోగతి వైపు చైతన్యవంతం కావాలని విద్యా ర్థులకు సూచించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినాన్ని పురస్కరించుకుని ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లో తీసుకుంటున్న కార్యక్రమాలు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఈ సందర్భంగా వివరించారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా%ం%ఆర్డర్ ప్రసాద్ రావు ,సిఐ స్వామి పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### -ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)-**

పేదల సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం తాళ్లగొమ్మూరు ఫంక్షన్ హాల్ నందు మండలంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిమ్మ ఇళ్లు మంజూరు చేసి వారికి వెన్నుదన్నుగా ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శిరీష,ఎంపీడీవో జమలారెడ్డి, ఎంపీఓ బాలయ్య,మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి,మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి,నాయకులు పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి,కైపు శ్రీనివాస్ రెడ్డి,భజన సతీష్, మహమ్మద్ ఖాన్,భజన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల భూ సమస్యలను పరిష్కరించండి

### -విద్యార్థులకు త్వరితగతిన ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి

### -డిటికి వినతిపత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు లకావత్ గిరిబాబు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**

మండలంలోని రైతాంగ భూముల సమస్యలు పరిష్కరించాలని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు మండల అధికారులను కోరారు. శుక్రవారం మండలంలోని మాచినేనిపేట తండాలో నిర్వహించిన భూభారతి రెవిన్యూ సదస్సులో అధికారులకు రైతాంగ భూముల సమస్యలు త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ తహశీల్దార్ నాగరాజు కు వినతిపత్రాన్ని అందచేసారు. గిరిబాబు మాట్లాడుతూ భూభారతి చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకునే రైతులకు సర్వే వెంటనే జరిగేలా చూడాలన్నారు. రైతులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టా పాస్ పుస్తకం లేక ఇబ్బంది పడుతున్న బాధిత రైతులకు పట్టా పుస్తకం మంజూరు చేసి న్యాయం చేయాలన్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల యువత ఉన్నత చదువుల కొరకు కుల, ఆదాయం, నివాస ధ్రువీకరణ పత్రాల కొరకు దరఖాస్తు చేసుకున్నారని, దరఖాస్తు చేసుకున్న యువత, విద్యార్థులకు సంబంధిత మంజూరు పత్రాలను వెంటనే ఇవ్వాలని లకావత్ గిరిబాబు కోరారు.

## ఎస్సైగా పదోన్నతి పొందిన పోలీస్ అధికారిని అభినందించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లోని పలు పోలీస్ స్టేషన్లలో వివిధ హెూదాలలో భాధ్యతలు నిర్వహించి... అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఏఎస్సై) గా భాధ్యతలు నిర్వహిస్తూ.. (ఎస్సై) సబ్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు బదిలీ పై వెళ్తున్న యం. సూర్యనారాయణ, యం.కమలాస్ బేగ్ , విఆర్ రాఘవయ్య ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

# నేడు రాష్ట్ర మహాసభలు ప్రారంభం

**– టి యు సి ఐ జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

నేటి నుంచి (ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ( టియుసిఐ) రాష్ట్ర ప్రధమ మహాసభ నిజామాబాదులో ప్రారంభం కానున్నాయని దీనికి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నీ విజయవంతం చేయాలని టీ యు సి ఐ కోశాధికారి అమర్లపూడి శరత్ కార్మికులకు పిలుపునిచ్చారు. స్థానిక నీలం రామచంద్రయ్య భవనంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కార్మికులు ఎంత కష్టపడి తమ ప్రాణాలను లెక్కచేయకుండా సాధించుకున్న చట్టాలను చేదుచేస్తా ఉందని 44 చట్టాలను నాలుగు కోడ్స్ గా మార్చాలని కార్మికుల హక్కులను బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందని వారు అన్నారు. సమాన పనికి సమాన వేతనం అందించడంలో పూర్తిగా విఫ్లమైనదని ధరలకు అనుగుణంగా వేతనాలు సవరించాలి కానీ ప్రభుత్వాలు గత 12 సంవత్సరాల నుంచి కనీస వేతనాలు జీవాలను విడుదల చేయక పోవడం అత్యంత దారుణమైన విషయమని, రాష్ట్ర ప్రభుత్వం ఫైనల్ చేసిన ఐదు జీవోలను కూడా నేటికీ ముద్రించకపోవడం సిగ్గుచేటనని వారు అన్నారు ఒకపక్క జడల ఆకాశాన్ని తాకుతున్నాయని చాలించాలని వేతనాలతో జీవిస్తున్న శ్రమ వర్గానికి తక్షణమే వేతనాలు పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత శతాబ్ద కాల ఉద్యమాన్ని సమీక్షించుకొని భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడం కోసం టి యు సి ఐ మొదటి మహాసభ నిజాంబాద్ లో నిర్వహించడం జరుగుతుందని ఈ కార్మికులందరూ పాల్గొని నేడు జరగబోయే బహిరంగ సభను విజయవంతంగా చేయాలని వారు కార్మికులను కోరారు.

# నిరసన ప్రదర్శనను విజయవంతం

**– ఈనెల 23న ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో.**




**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

పెన్షనర్లను విభజించి పాలించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ఈనెల 23న ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరగనున్న నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం పిలుపునిచ్చింది. ఆ సంఘం శుక్రవారం సత్తుపల్లి లోని కార్యాలయంలో కేశవరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించింది.కొత్త పెన్షన్ విధానాన్ని బిల్లు రూపంలో పార్లమెంటులో 2025లో ప్రవేశపెట్టిందని అది చట్టంగా మారి పెన్షనర్ల ప్రయోజనాలకు నష్టం కలిగిస్తున్నదని సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. పెన్షనర్లను కొత్త పాతలుగా విభజించి నిర్ణయాలను తీసుకునే అధికారాన్ని కేంద్రం హస్తగతం చేసుకుంటున్నదని దీన్ని నిరసిస్తూ ఈ నెల 23న దేశవ్యాప్త నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంఘ నాయకులు తెలిపారు. కేంద్ర విధానాలను అడ్డుకోక పోతే భవిష్యత్తులో రాష్ట్రప్రభుత్వం కూడా ఇదే విధానాలను అనుసరించే ప్రమాదం ఉన్నదని సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. సత్తుపల్లిలో నిర్వహించే కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని తమ నిరసన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియచేయాలని సమావేశం లో పసల్గొన్న నాయకులు కోరారు.ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యో గుల సంఘం సత్తుపల్లి యూనిట్ నాయకులు కేశవరెడ్డి, రామిశెట్టి సుబ్బారావు,కమలకుమారి,అద్దంకి వెంకటరత్నం, సాంబశివరెడ్డి ,ఏయస్.ప్రకాశరావు,బోడేపూడి బాబు,బూరుగు దాసు,మధుసూదన రాజు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐని బలియమైన శక్తిగా నిర్మిద్దాం

**– జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్**

**– అట్టహాసంగా డివిజన్ మహాసభ**




**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఏదులాపురం మున్సిపాలిటీ లో సిపిఐ పార్టీని బలియమైన శక్తిగా నిర్మాణం చేసుకుందామని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అన్నారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో డివిజన్ మహాసభను మిడికంటి పెద వెంకటరెడ్డి, దొంతగాని వెంకన్న , మేళ్లచెరువు రవి అధ్యక్షతన నిర్వహించారు. తొలుత ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని దండి సురేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ ప్రాంతంలో సిపిఐ పార్టీని బలహీనపరచాలని ప్రత్యర్థులు పెట్టిన నిర్బంధాలను అధిగమించి వృక్షంగా నిలదొక్కుకున్నట్లు పేర్కొన్నారు. ఇందులో అమరుల త్యాగం పోరాటం ఎంతో కీలకంగా పనిచేశాయన్నారు. ప్రభుత్వాల పాలనతో విసిగి వేసారిన ప్రజలు కమ్యూనిస్టుల ఆవశ్యకత కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రాజకీయ విశ్లేషకులు సైతం దీనిని నొక్కి చెబుతున్నారు అన్నారు. రాబోవు రోజులు కమ్యూనిస్టులు వేనని యువత క్రియాశీలకంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం 31,32 డివిజనులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 31 వ డివిజన్ కార్యదర్శిగా దొంతగాని వెంకన్న సహాయ కార్యదర్శిగా మేళ్లచెరువు రవి గణపరపు ఉపేందర్ 32 వ డివిజన్ కార్యదర్శిగా మామిడి సుదర్శన్ రెడ్డి సహాయ కార్యదర్శిగా బద్దల మల్లయ్య పొన్నం ఉమేష్ ను ఎన్నుకున్నారు. ఈ డివిజన్లకు మిడకంటి పెద్ద వెంకటరెడ్డి, చెరుకుపల్లి భాస్కర్ ,ఓరుగంటి శేషగిరి, వెన్నం భాస్కర్ ను ఇన్చార్జులుగా నియమించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మెడకంటి పెద్ద వెంకటరెడ్డి జిల్లా సమితి సభ్యులు యడ్లపల్లి శంకరయ్య చెరుకుపల్లి భాస్కర్, మాజీ ఎంపీపీ మేళ్లచెరువు లలిత, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు ఘనపరపు ఉపేందర్, పాలేరు నియోజకవర్గ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గంగారం సెంటర్లో పబ్లిక్ టాయిలెట్ ను నిర్మించండి




**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

నిత్యం రద్దీగా ఉండే గంగారం సెంటర్ లో టాయిలెట్ లేకపోవడం గంగారం హై స్కూల్ ఆడపిల్లలు మరియు ఇంజనీరింగ్ కాలేజీ ఆడపిల్లలు ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు . ఆడపిల్లల సమస్య దృష్టిలో పెట్టుకొని అధికారులు వెంటనే స్పందించి బస్సు షెల్టర్ పక్కనే టాయిలెట్ రూము నిర్మించాలని ఎస్సీ ఎస్టీ పరిరక్షణ డెవలప్మెంట్ సొసైటీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీరామ వెంకటేశ్వరావు విజ్ఞప్తి చేశారు. మరియు గ్రామస్తులు వందనపు భాస్కరరావు డాక్టర్ జనార్దన్ బాబు సుగ్గుల బాబూరావు కర్నాటి వెంకట్రావు కాకర్ల మాణిక్యాలరావు ఉ కె కన్నారావు తదితరులు.

# యోగా ఒక శక్తివంతమైన ఆయుధం.

**– అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశ్వశాంతి లో విద్యార్థులకు యోగా పట్ల అవగాహన.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

ప్రస్తుత పరిస్థితుల్లో ఒత్తిడి, ఆందోళనల మధ్య మనిషి మాన సిక ,శారీరక ప్రశాంతత కోల్పోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో యోగా ఒక శక్తివంతమైన ఆయుధంగా పనిచేస్తుందని గత 25 సంవత్సరాలుగా సత్తుపల్లిలో ఉచిత యోగ శిక్షణ అందజేస్తున్న రాజరత్నాచారి పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం (జూన్ 21) పురస్కరించుకొని శుక్రవారం విశ్వశాంతి విద్యాలయంలో యోగ ఆసనాలు , నమస్కారాలు పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. శరీరము, మనసు, ఆత్మ మూడింటిని సమతుల్యంగా ఉంచే జీవన విధానం యోగ అని ఆయన వివరించారు. బెంగళూరులో యోగా శిక్షణ పూర్తి చేసి హైదరాబాదులో వైద్యురాలిగా పనిచేస్తున్న విశ్వశాంతి పూర్వ విద్యార్థిని డాక్టర్ బత్రా భవాని మాట్లాడుతూ ధ్యాన సాధన సక్రమంగా చేస్తే ఏకాగ్రత పెరుగుతుంది. చదువులో మెరుగైన ఫలితాలు వస్తాయి. డిప్రెషన్, ఆందోళన వంటి సమస్యలు తగ్గుతాయని వివరించారు. యోగ అంటే కష్టమైన ఆసనాలు కాదు. దానికి వయసుతో సంబంధం లేదు . మనసు ఉంటుందని వివరించారు. అనంతరం రాజరత్నాచారి, భవానీలను విశ్వశాంతి విద్యార్థులు, ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించారు.

# ప్రభుత్వ పాఠశాల లను సద్వినియోగం చేసుకోవాలి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని బోదులబండ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనంతు నరేంద్ర సూచించారు.మండలం లోని బోదులబండ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు చల్లగుండ్ల కృష్ణమూర్తి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు పలకలు,నోట్ బుక్స్,కంపాక్స్ బాక్స్ లు అందించారు.శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దాత చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. అనంతరం స్థానిక హెల్త్ కమ్యూనిటీ సెంటర్ కు సీలింగ్ ఫ్యాన్ ను అందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడారు... ప్రభుత్వం పాఠశాలలను బలోపేతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. పాఠశాలలో అభివృద్ధి లో గ్రామస్తులు భాగస్వామ్యులు కావటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ –కార్యక్రమంలో దాత చల్లగుండ్ల వెంకటరామయ్య,అమ్మ ఆదర్శ కమిటీ చెరున్ భాగ్యలకి), ఉపాధ్యాయురాలు వె.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై అగ్రవర్ణాల మూకుమ్మడిదాడి దుర్మార్గచర్య

**-ఫిర్యాదుచేసినా పట్టించుకోకపోవడం దారుణం**
**-దాడిచేసిన వారిపై అట్రాసిటి కేసు నమోదుచేసి కఠినంగా శిక్షించాలి**
**-మాదిగహక్కుల దండోరా రాష్ట్ర అద్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్, మాదిగ జేఏసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మట్టె గురుమూర్తి**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

దళితులపై అగ్రవర్ణాల మూకుమ్మడిదాడి దుర్మార్గచర్య అని, దాడిచేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదుచేసి కఠినంగా శిక్షించాలని మాదిగహక్కుల దండోరా రాష్ట్ర అద్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్, మాదిగ జేఏసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మట్టె గురుమూర్తి డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, కామెపల్లి మండలం పింజరమడుగు గ్రామంలో మాదిగ కులానికి చెందిన పేదలైన చిప్పలపల్లి అచ్చయ్య, పిచ్చయ్య అన్నదమ్ములకు 12.30ఎకరాల ఇనాం భూమిని ఇచ్చారనీ, అందులో కొంత భూమి అమ్మగా కొంత ఆక్రమణకు గురికావడం జరిగిందని జరిగిందన్నారు. అందులో చిప్పలపల్లి శ్రీనివాసరావు తన తండ్రికి ఇచ్చిన 34 కుంటల భూమిని జూన్ 14న ఉదయం 10గంటల సమయంలో బాగుచేసుకుంటుండగా కులం పేరుతో తిట్టి మా భూముల పక్కన నీకు భూమి ఎక్కడుందిరా అంటూ పేరుతో నానా భూతులు తిడుతూ.. కులం తక్కవ నా కొడుకుల్లారా అంటూ అగ్రకులానికి చెందిన దమ్మాలపాటి సత్యం, దమ్మాలపాటి అచ్చయ్య, దమ్మాలపాటి చిన్న వెంకన్న, గుజ్జలపుడి రాంబాబు, పంతంగి శ్రీను, వంకాయలపాటి సత్తమయ్య, శివరాత్రి రామారావు, పంతంగి పార్వతి లు చిప్పలపల్లి శ్రీనివాసరావుపై గడ్డపార, కర్రలతో దాడిచేసి కాలు విరగ గొట్టరని శ్రీనివాసరావు భయంతో ఇతరుల సాయంలో స్థానిక కామేపల్లి పోలీస్ స్టేషన్లో మధ్యాహ్నం ఫిర్యాదుచేసిన పట్టించుకోలేదని ఆరోపించారు .సాయంత్రం 6గంటల సమయంలో శ్రీనివాసరావు తమ్ముడు ఆటో డ్రైవర్ చిప్పలపల్లి ఆనందరావును కొట్టారని, మరలా ఫిర్యాదుచేసినా పోలీసులు పట్టించుకోలేదన్నారు. మరుసటి రోజు జూన్ 15న మా వాళ్ళను ఎందుకు కొట్టారని అడిగినందుకు రేణుక, లక్ష్మి, ఈశ్వరమ్మ లను కూడా విచక్షణారహితంగా కర్రలతో మూకుమ్మడిగా దాడిచేస్తూ నానాబూతులు తిట్టుకుంటూ కొట్టారని బాధితులు ఆవేధనను వ్యక్తంచేశారు. జిల్లా అధికారులు విచారణచేసి దాడిచేసి గాయపరిచిన వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదుచేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో ఎస్సీ ఉపకులాల జేఏసి తెలంగాణ అధ్యక్షులు గవరవరపు డేవిడ్ రాజు, దండోరా జిల్లా అద్యక్షులు దుప్పెల్లి శ్రీను, ఆర్.పి. ఐ పార్టీ రాష్ట్ర నాయకులు నకిరకంటి సంజీవరావు, పరిశాల వెంకన్న, కొండ వెంకన్న, చర్మకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇటికల లత, బాధితులు పాల్గొన్నారు.

# విపత్తుల నిర్వహణకు పకడ్బందీగా సన్నద్ధం కావాలి.....

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-3 నెలల పాటు ఎన్డిఆర్ఎఫ్ బృందాలు జిల్లాలో స్టేషన్ చేసే విధంగా చర్యలు**
**-వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలను గుర్తించాలి**
**-విపత్తుల నిర్వహణపై ఎన్డిఆర్ఎఫ్ బృందం, సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

విపత్తుల నిర్వహణకు పకడ్బందీగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి విపత్తుల నిర్వహణపై ఎన్డిఆర్ఎఫ్ బృందం, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గత సంవత్సరం వచ్చిన భారీ వరదల నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో 3 నెలల పాటు ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలు స్టేషన్ లో ఉండేలా చర్యలు చేపట్టి, అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా అధికారులు పూర్తి చేయాలని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా రిహాబిలిటేషన్ సెంటర్ లను ముందుగా గుర్తించాలని, అవసరమైన పక్షంలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లను కూడా రిహాబిలిటేషన్ సెంటర్ గా ఏర్పాటు చేయాలని, ఏ ప్రాంతం ప్రజలను ఏ సురక్షిత ప్రాంతానికి తరలిస్తారు అనే విషయమై మ్యాపింగ్ చేసి సోమవారం నాటికి వివరాలు అందించాలని అన్నారు. వాతావరణ శాఖ నుంచి వరద ముప్పు ఉందని హెచ్చరిక రాగానే జిల్లాలో హెలికాప్టర్ అందుబాటులో పెట్టుకోవాలని, వరద సమయంలో అవసరమైన బోట్లు, రోప్స్, లైఫ్ జాకెట్, మైక్స్, లైట్లు, జేసిబి , క్లినింగ్ ఎక్విప్మెంట్ మొదలగు సామాగ్రి డివిజన్, గ్రామం వారీగా అందుబాటులో పెట్టాలని అన్నారు. వరద తర్వాత పారిశుధ్య నిర్వహణకు సంబంధించి సిబ్బంది, జవాన్ లను ఇళ్ల వారీగా కేటాయించాలని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజలకు అవసరమైన బ్లాంకెట్, బట్టలు, ఆహార సామాగ్రి గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సిద్ధం చేసుకోవాలని అన్నారు.

విపత్తుల సమయంలో ప్రజలు ప్యానిక్ కాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, జిల్లా యంత్రాంగంతో ఎలా సహకరించాలి వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి మండలంలో విపత్తు నిర్వహణ కోసం అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉంచుకోవాలని, వాటి పనితీరు ఒక్కసారి చెక్ చేయాలని కలెక్టర్ తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సన్నద్ధం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, ఎన్డిఆర్ఎఫ్ బృందం కమాండర్ ఎస్. గౌతం, ఏ.ఎస్.ఐ మద్దిలేటి, హెడ్ కానిస్టేబుల్స్ జగదీష్, సురేష్ కుమార్, కానిస్టేబుల్స్ రియాజుద్దీన్ , కె. జనార్ధన్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి...

**-చలమాల విఠల్ రావు**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

జూలై 09 న జరిగే దేశవ్యాపిత సమ్మెను జయప్రదం చేయాలని సిఐట యు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు కార్మికులకు పిలుపుని చ్చారు. గురువారం విఎంబంజర్ రింగ్ సెంటర్ నందు సిఐటియు మండల కమిటీ జనరల్ బాడీ సమావేశం మండల అధ్యక్షులు తాండ్ర రాజేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చలమాల విఠల్రావు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనం కోసం పనిచేస్తున్నది తప్ప కార్మికులను పట్టించుకోవడం లేదని విమర్శించారు. కావున కార్మికులు ఐక్య పోరాటలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జాతీయ స్థాయిలో కార్మిక సంఘాలు ఇచ్చిన జూలై 09 దేశ వ్యాపిత సమ్మెను కార్మిక వర్గ కర్తవ్యంగా భావించి ప్రతీ కార్మికుడు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కమిటీ సభ్యులు వివిధ యూనియన్ బాధ్యులు గుడిమెట్ల బాబు, మిద్దె స్వామి, అన్నపరెడ్డి లక్ష్మయ్య, జి. వెంకటేశ్వర్లు, కొప్పుల గోవిందరావు, బుడ్డియ్య, దొంతు మాధవ, చందు, కడియం రాజు, ధనలక్ష్మి, కృష్ణ, కాకా సుజాత, రాజకుమారి, లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు పార్లమెంటరీ స్థాయీ సంఘం సమావేశానికి హాజరు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పెట్రోలియం, సహజవాయువు శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం సమావే శానికి హాజరయ్యారు. స్థాయీ సంఘం నాలుగు రోజుల అధ్యయన యాత్ర కర్ణాటకలోని మంగళూరులో శుక్రవారం ప్రారంభమైంది, ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ఛైర్మన్ సునీల్ తర్కరే అధ్యక్షత వహించారు. పెట్రోలియం,సహజ వాయువు ఉత్పత్తులు, వాటి ధరలు,వినియోగదారులకు అందుతున్న సేవలు,వాటి డిమాండ్, మరింత మెరుగైన,సత్వర సేవలు అందించేందుకు తీసుకుంటున్న, చేపట్టవలసిన చర్యలు,ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల గురించి సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు పలు సూచనలు చేశారు,సలహాలిచ్చారు.

# పంచాయతీ కార్యాలయం శంకుస్థాపన.....

**-20 లక్షల రూపాయల నిధులతో నూతన భవన నిర్మాణానికి శ్రీకారం......**





**చింతకాని సూర్య మెజర్ న్యూస్:-**

చింతకాని మండల పరిధిలోని రాఘ వపురం గ్రామానికి ఎంతోకాలంగా అవసరంగా ఉన్న పంచాయతీ కార్యాలయ భవనం నిర్మాణానికి చివ రకు శ్రీకారం చుట్టబడింది. మండల కాంగ్రెస్ పార్టీ సిఫారసు మేరకు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క 20 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగింది. నూతన కార్యాలయానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామస్థులు భారీగా పాల్గొన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు,పంచాయతీరాజ్ శాఖ డీఈ కే ఉ కే శ్రీనివాస్,ఏఈ రఘు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుపల్లి భాస్కర్, కిలారు మనోహర్, కూరపాటి కిషోర్, పెంట్యాల అప్పారావు, కొప్పుల గోవిందరావు, ఓర్సు వీరభద్రం రాఘవపురం మాజీ సర్పంచ్ కొండపర్తి గోవిందరావు, గ్రామ పెద్దలు కొల్లి గోవిందరావు, దొబ్బల బాబు, అబ్బూరి మహేష్, దొబ్బల హనుమంతరావు,పంచాయతీ కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా గ్రామస్థులు ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్కకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి పథంలో గ్రామాన్ని ముందుకు నడిపిస్తున్న నాయకత్వానికి గ్రామస్థులు మద్దతు తెలియజేశారు.

# భూ అక్రమార్కులకు పట్టాలు ఇవ్వొద్దు



తెలంగాణ రైతు కూలీ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి పున్నంచంద్

పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) – మండల పరిధిలోని పాండు రంగాపురం రెవిన్యూ సర్వేనెంబర్ 126/151, 126/152, 126/162, 126/11 భూముల్లో కొందరు భూ అక్రమార్కులు భూభారతిలో పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్నారని వాటిని తిరస్కరించి వాస్తవ సాగుదారులైన పేద ప్రజల కు పట్టాలు ఇవ్వాలని తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి డి పున్నం చంద్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలపరిధిలోని పాండురంగాపురం రెవిన్యూ సర్వేనెంబర్ 126 లో అక్రమార్కులకు పట్టాలు ఇవ్వొద్దని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ముందు తెలంగాణ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాహసిల్దార్ దార ప్రసాద్ గారికి ఇవ్వడం జరిగింది. తాహసిల్దార్ స్పందిస్తూ భూములు పరిశీలిస్తామని అప్పటివరకు పట్టాలు జారీ చేయమని హామీ ఇచ్చారు.ఈ ధర్నా ఉద్దేశించి పున్నం చందు మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా 167 మంది పేదలు ఆదివాసీలు చెట్లు, తుప్పలతో కూడి ఉన్న రెవిన్యూ భూమిని చదును చేసి సాగు చేస్తున్నారని తెలిపారు. ఆ భూమిపై కన్నేసిన అక్రమార్కులు సాగుదారులకు సంబంధం లేకుండా డబ్బు, రాజకీయ పలుకుబడిని ఉపయోగించి రికార్డుల్లో నమోదు చేయించుకునేందుకు అనేక కుట్రలు పొందుతున్నారని, ఇప్పుడు కూడా భూభారతిలో దరఖాస్తు చేసుకున్నారని ఆయన పేర్కొన్న సర్వే నెంబర్లలోని అక్రమార్కుల దరఖాస్తులను తిరస్కరించి పేదలు ఆదివాసీలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదలకు, ఆదివాసీలకు అన్యాయం జరిగితే పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతుకూలి సంఘం జిల్లా నాయకులు కుంజ వెంకటేశ్వర్లు, సోంధే గోపమ్మ, కుంజ సోమక్క, తోలేం మమత, గౌతమి, వర్స దనమ్మ, డి పూజిత, నైనారపు నరసింహారావు, రాంబాబు, కారం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగానే టీచర్ల బదిలీలు





ఒకే చోట ఐదు సంవత్సరాలు పైబడి విధులు నిర్వహించిన సిఆర్‌టియు, టీచర్లకు కౌన్సిలింగ్ ద్వారా బదిలీ

డిడి ట్రైబల్ అధికారిని విజయలక్ష్మి

భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)– ఉమ్మడి ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలో ఐదు సంవత్సరాలు పైబడి ఒకే చోట ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న వారిని కౌన్సిలింగ్ ద్వారా బదిలీ చేయడం జరిగిందని, బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశానికి లాటరీ పద్ధతిలో విద్యార్థిని, విద్యార్థులకు సీట్లు కేటాయింపులు జరిగాయని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని విజయలక్ష్మి తెలిపారు. శుక్రవారం ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అధికారిక పనులపై వెళ్ళినందున ఆయన ఆదేశాల మేరకు గిరిజన సంక్షేమశాఖ, ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో విధులు నిర్వహిస్తున్న 64 మంది సీఆర్‌టి టీచర్లను అన్ని సబ్జెక్టుల వారిగా బదిలీ చేయడం జరిగిందన్నారు.ఈ కౌన్సిలింగ్ ప్రక్రియ టీచర్ల యూనియన్ సభ్యుల సమక్షంలో పారదర్శకంగా సీనియార్టీ ప్రకారము వారు కోరుకున్న చోట బదిలీ చేయడం జరిగిందని ఆమె పేర్కొన్నారు.బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశానికి జిల్లాలోని గిరిజన బాల,బాలికలకు 03,05,08 తరగతులకు కలిపి 199 మంది దరఖాస్తు చేసుకోగా వారిని పిల్లల తల్లిదండ్రులు, కమిటీ సభ్యుల సమక్షంలో పారదర్శకంగా లాటరీ ద్వారా బాల బాలికలకు సీట్లు కేటాయించామని తెలిపారు.. మూడవ తరగతిలో 29 సీట్లకుగాను లంబాడా తెగకు చెందిన బాలికలకు 06, జనరల్ బాలికలు, బాలురు12 మందిని, ఎస్టి, బాలికలకు 1 సీటు, పివిటిజి తెగకు చెందిన బాలికలకు ఒకటి, జనరల్ ఇద్దరినీ, జనరల్ లో 02, బాలికలకు ఒకటి, ఎరుకల కులం, జనరల్ ఒకటి, గొండ్, నాయక పోడ్ తెగలకు జనరల్ లో ఒకటి, ఇతరులలో జనరల్ బాలురు బాలికలకు రెండు, బాలికలకు ఒకటి, ఐదవ తరగతిలో14 సీట్ల గాను లంబాడా తెగకు చెందిన బాలికలకు మూడు, జనరల్ లో బాలురు, బాలికలు ఆరు, కోయ తెగకు చెందిన జనరల్ లో బాలికలు, బాలురు 01, పివిటిజి తెగకు జనరల్ బాలికలు, బాలురకు ఒకటి, ఇతరులకు జనరల్ లో బాలికలు, బాలురు ఒకటి, ఎరుకల కులమునకు చెందిన బాలురు, బాలికలకు జనరల్ లో ఒకటి, గోండు నాయక్ పోడ్ తెగకు చెందిన బాలురు, బాలికలకు జనరల్ లో ఒకటి, 8వ తరగతిలో 14 సీట్లకు గాను లంబాడాకు చెందిన బాలికలు 03, జనరల్ లో బాలికలు, బాలురు 06, కోయ తెగకు చెందిన జనరల్‌లో బాలికలు, బాలురు ఒకటి, పివిటిజి తెగకు చెందిన జనరల్‌లో బాలురు, బాలికలకు ఒకటి, ఎరుకల కులం నకు చెందిన బాలురు బాలికలకు జనరల్‌లో ఒకటి, గొండ్ నాయక్ పోడ్ తెగకు జనరల్ లో బాలురు బాలికలకు ఒకటి, ఇతరులకు జనరల్‌లో ఒకటి, సీట్లను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేయడం జరిగిందని, 03,05,08 కేటగిరీలలో ఐదుగురిని వెయిటింగ్ లిస్టులో లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసామని ఆమె అన్నారు. డ్రాలో సీటు వచ్చిన పిల్లలు ఆయా తరగతులలో చేరకపోతే వెయిటింగ్ లిస్టులో ఉన్న పిల్లలకు సీట్లు కేటాయించబడతాయని ఆమె అన్నారు. పిల్లల తల్లిదండ్రులు బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో సీట్లు సంపాదించిన పిల్లలను తప్పనిసరిగా చేర్పించాలని తెలుపుతూ, సీట్లు లభించిన బాల బాలికలకు ఆమె అభినందిస్తూ, బాగా చదివి మీ తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తేవాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో వైరా ఏటిడిఓ జహీరొద్దీన్,ఏవో నారాయణరెడ్డి, ఏసీఎంవో రాములు, హెచ్ డబ్ల్యు ఓ హనుమంతరావు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయం సిబ్బంది రాంబాబు, రాజేందర్, నరసింహారావు, శ్రీనివాసరావు, ధనుష్, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సండే బ్రిక్స్ చాలెంజ్" ఏర్పాట్లను పరిశీలించిన డిఆర్ డిఓ





కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ ప్రగతి మైదానంలో నిర్వహించనున్న "సండే బ్రిక్స్ చాలెంజ్" కార్యక్రమానికి సంబంధించి అవసరమైన ఏర్పాట్లను డిఆర్ డిఓ. ఎం. విద్యా చందన ప్రగతి మైదానంలో పరిశీలించి, సంబంధిత అధికారులు, ఉద్యోగులతో ఏర్పాట్లపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ హితమైన మట్టి ఇటుకలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆరోగ్యకరమైన జీవనశైలి, శారీరక శ్రమకు ప్రోత్సాహం, పర్యావరణ పరిరక్షణ..ఇవి మూడూ ఇందులో భాగం అవుతాయని తెలిపారు.పోటీలో పాల్గొన్న ఉత్తమ ప్రతిభావంతులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీడీ , డిపిఎంలు, ఏపీఎంలు, డీఈఓ కార్యాలయానికి చెందిన సీఎంఓలు, మున్సిపాలిటీ, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# దేశాన్ని విశ్వ గురువుగా నిలిపే శక్తి బీజేపీ కే ఉంది

నియోజకవర్గ కన్వీనర్ నరేంద్రబాబు

11 సంవత్సరాలలో ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలో సాధించిన విజయాలపై సదస్సు.





కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)– భారతదేశాన్ని 11 సంవత్సరాల లో విశ్వ గురువుగా నిలిపే శక్తి భారతీయ జనతా పార్టీ కే ఉందని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ నరేంద్రబాబు పేర్కొన్నారు. పట్టణంలో 11 సంవత్సరాల నరేంద్ర మోడీ పరిపాలన పై వికసిద్భారత్ అమృత కాల్ సదస్సు పట్టణ కన్వీనర్ ఎ మునిరి. శివ కృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టి. నరేంద్రబాబు పాల్గొని మాట్లాడుతూ భారతదేశం గత 11 సంవత్సరాలలో ఎన్నో అద్భుతాలను చేసిందన్నారు. మేక్ ఇన్ ఇండియా, ఆయుష్మాన్ భారత్, ఉచిత రేషన్, కరోనా సమయంలో భారత పౌరులందరికీ ఉచిత వ్యాక్సిన్, బేటి పడావో బేటి బచా వో, స్టాండ్ అఫ్ ఇండియా వంటి పథకాలతో భారతదేశాన్ని అగ్రస్థానంలో తీసుకెళ్తున్నార న్నారు. పట్టణ అధ్యక్షుడు శీలం విద్యాసాగర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక కొత్తగూడెం పట్టణం పూర్తిగా వెనుకబడిన ప్రాంతంగా మారిందన్నారు. ప్రజల సమస్యలు గాలికి వదిలేసి స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర సమస్యల పై మాట్లాడుతున్నారే తప్ప కొత్తగూడెం ప్రజల చిరకాల స్వప్నం 76 జీవో పట్టాలను ఇవ్వడంలో పూర్తిగా విఫలమైయారన్నారు. కొత్తగూడెం పట్టణానికి రూ 450 కోట్లతో తీసుకువచ్చిన ఔటర్ రింగ్ రోడ్డును ప్రారంభించలేదని , రైతు బజార్ వద్ద కూరగాయల అమ్ముకునే షెడ్లను కూల్చివేసి మళ్లీ కట్టిస్తామని ప్రగల్భాలు పలకరే తప్ప ఏ విధమైన కార్యచరణ లేదని ఎద్దేవా చేశారు. భారత ప్రభుత్వం కొత్తగూడెం పట్టణానికి ఇచ్చిన అమృత 2.0 పథకం ద్వారా రూ 120 కోట్లను ఇచ్చిన సంగతి ప్రజలకు తెలుసునని, రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో కొత్తగూడెం పట్టణాలలో భారతీయ జనతా పార్టీ విజయం తప్పదని అన్నారు. జిల్లా కార్యదర్శి నోముల రమేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ వల్లనే ఈ దేశంలో ఉన్న ప్రజలకు పూర్తి రక్షణ ఉంటుందని రాబోయే ఏ ఎన్నిక వచ్చిన భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. మహిళా మోర్చా అధ్యక్షురాలు గూడ విజయ మాట్లాడుతూ మహిళలకు చట్టసభలలో 33% రిజర్వేషన్ తీసుకువచ్చిన ఘనత నరేంద్ర మోడీ దన్నారు. యువతి, యువకులు అందరూ భారతీయ జనతా పార్టీ, గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ విజయాలను చూసి ప్రపంచమంతా జయహో మోడీ అంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మహిళా నాయకులు పార్టీ కార్యకర్తలు కొత్తగూడెం పట్టణ కమిటీ పట్టణ జనరల్ సెక్రెటరీ గుంపుల మహేష్ మాధాకృష్ణారెడ్డి, సురేష్, అన్నపూర్ణ, పూర్ణ, జ్యోతి, ముత్యపు కిరణ్, దుర్గాప్రసాద్, కళ్యాణ్, వికాస్ సభ్యులు, పాల్గొన్నారు.

# క్రీడాకారులను అభినందించిన జీఎం కిరణ్ కుమార్



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– కోల్ ఇండియా ఇంటర్ కంపనీ చెస్ టోర్నమెంట్ లో టీమ్ ఛాంపియన్ షిప్ సాధించిన టీమ్ మేనేజర్, క్రీడకారులను శుక్రవారం జనరల్ మేనేజర్(పర్సనల్) జి.వి.కిరణ్ కుమార్ తన ఛాంబర్ లో అభినందించారు. ఈనెల కోల్ ఇండియా స్థాయి లో 10 తేదీ నుండి 12 వరకు మహానది కోల్ ఫీల్డ్స్(ఎంసిఎల్) ఆధ్వర్యం లో బసుంధర ఏరియా లో జరిగిన కోల్ ఇండియా ఇంటర్ కంపనీ చెస్ టోర్నమెంట్ లో టీమ్ ఛాంపియన్ షిప్ గెలిచినా టీమ్ మేనేజర్ కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, క్రీడకారులైన కే.శివ కుమార్, కే.రామ్ లక్ష్మణ్ రెడ్డి లను జిఎం శాలువాతో ఘనముగా సన్మానించి ట్రోఫీ ని, ప్రశంసా పత్రాలను అందించి వారిని అభినందించారు.

# కాంట్రాక్ట్ కార్మికుల మధ్య ఘర్షణలను సృష్టిస్తున్న సివిల్ అధికారులు



**అక్రమ పద్ధతుల్లో పోటీ కార్మికులను తీసుక రావడం మానుకోవాలి**

**బంగ్లోస్ వద్ద జరిగే పరిణామాలకు అధికారులే బాధ్యత వహించాలి**

**ఏఐటీయూసీ నాయకులు.**

**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** సింగరేణి కొత్తగూడెం కార్పొరేటు ఇల్లందు బంగ్లోస్ వద్ద జరుగుతున్న ఆందోళన,నిరసనలకు సింగరేణి సివిల్ అధికారులే బాధ్యులని, అత్యంత బాధ్యతారాహిత్యంగా తప్పుడు పద్ధతిలో టెండర్లను పిలవడం వల్ల రైటర్ బస్తి,బంగ్లోస్ కాంట్రాక్ట్ కార్మికులు మధ్య ఘర్షణలను సృష్టించడానికి సివిల్ ఆధికారులు ప్రయత్నించడం సరికాదని, తక్షణమే తమ వైఖరిని మార్చుకోవాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య ఉపాధ్యక్షులు,కే డబ్ల్యూ కిష్టాఫర్ లు హెచ్చరించారు. శుక్రవారం బంగ్లో స్ వద్ద సివిల్ కాంట్రాక్ట్ కార్మికులు వేరే ప్రాంతాల నుంచి వస్తున్న పోటీ కార్మికులను అడ్డుకొని నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటియుసి నాయకులు మాట్లాడుతూ తమ యూనియన్ ఆధ్వర్యంలో సింగరేణి అధికారులకు రిప్రజెంటేషన్ చేసినప్పటికీ పట్టించుకోకుండా తప్పుడు పద్ధతిలో వాహనాలలో పోటీ కాంట్రాక్ట్ కార్మికులను దొంగతనంగా తీసుకురావడం సరికాదన్నారు. తప్పుడు నిర్ణయాలను తీసుకొని వాటిని సరి చేయకుండా వారి నిర్ణయాలను సమర్థించుకుంటూ కాంట్రాక్ట్ కార్మికుల మధ్య ఘర్షణ సృష్టించడానికి చేస్తున్న ప్రయత్నాలను తక్షణమే విరమించుకోవాలని కోరారు. గత వారం రోజుల నుండి కాంట్రాక్ట్ కార్మికులు ఆందోళన చేస్తున్నప్పటికీ సివిల్ అధికారులు నిర్లక్ష్యం వివరించడం సరికాదని విమర్శించారు. ఇప్పటికైనా తప్పుడు పద్ధతిలో పిలిచిన టెండర్లను సరిచేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఇల్లందు బంగ్లో స్ వద్ద జరిగే కాంట్రాక్ట్ కార్మికుల ఆందోళన పోరాటాలకు సివిల్ ఆధికారులే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి రంజిత్, కృష్ణమూర్తి, రాజు, శంకర్, నాగమ్మ, సురేష్, ఆదిలక్ష్మి, సుశీల, విజయ్ సుజాత, మాధవి, కళ్యాణ్, లక్పతి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి నిజామాబాద్‌లో టియుసిఐ రాష్ట్ర మహాసభలు

**టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి సతీష్ కార్మిక వర్గానికి పిలుపు.**



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టియుసిఐ) రాష్ట్ర మహాసభలు ఈనెల 21, 22న నిజామాబాద్‌లో జరుగుతున్నాయని వీటిని జయప్రదం చేయాలని కోరుతూ రైటర్ బస్తి కార్మికుల వద్ద శుక్రవారం మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి సతీష్ జిల్లా ఉపాధ్యక్షులు వై గోపాలరావు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికుల వేతనాలు పెంచడంలో సింగరేణి యాజమాన్యం చిన్నచూపు చూస్తుందని వెంటనే వారి కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంఘటిత అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు రాష్ట్ర మహాసభల కు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఎన్నో పోరాటాలు నిర్వహించి కొట్లాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం అత్యంత దుర్మార్గంగా చట్టాలను మార్చి 4 లేబర్ కోడలుగా విభజించి కార్మిక హక్కులను కాలరాస్తూ కార్మికులను కట్టు బానిసలుగా చేసేందుకు పెట్టుబడిదారీ అనుకూలంగా చట్టాలు మారుస్తున్న నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని కార్మికులకు కోరారు. ప్రభుత్వాలు ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ కార్మిక హక్కుల లను కాలవస్తున్న ఈ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో కార్మిక వర్గం అంతా కలిసి ముందుకు రావాలన్నారు. టియుసిఐ రాష్ట్ర మహాసభల్లో భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకొని కార్మిక వర్గ ప్రయోజనాలకు ఉద్యమాలు నిర్వహించుటకు ఈ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోశం నాగలక్ష్మి, కృష్ణ, చంద్రకళ నరసింహ, సునీత, భాగ్య, మంగ, జవహర్లాల్, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రతి ఒక్కరు హాజరవ్వాలి



**జీఎం షాలేం రాజు**

**కొత్తగూడెం ఏరియాలో యోగ బూట్ క్యాంప్ నిర్వహణ**

**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వము, కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు కోల్ ఇండియా అనుబంధ బొగ్గు సంస్థలలో ఈనెల 14వ తేది నుండి 20వ తేది వరకు కొత్తగూడెం ఏరియాలోని అన్ని మైన్స్, డిపార్ట్మెంట్లలో యోగ బూట్ క్యాంపలను సింగరేణి సంస్థ నిర్వహిస్తుంది. ఈ యోగ బూట్ క్యాంపలలో భాగంగా శుక్రవారం యోగ బూట్ క్యాంప్ నిర్వహణ కొత్తగూడెం ఏరియాలో జనరల్ మేనేజర్ కార్యాలయంలోని సిబ్బందితో నిర్వహించారు. ఈ యోగ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జీఎం మాట్లాడుతూ యోగ క్యాంప్ నిర్వహణ ముఖ్య ఉద్దేశం ఉద్యోగుల ఆరోగ్యపరమైన శ్రేయస్సు దృష్ట్యా రూపొందించబడ్డ శిక్షణా శిబిరాలు శారీరక–మానసిక ప్రశాంతతకు, ధృఢతమును పెంపొందించడాన్ని తోడ్పడుతుందని, సంస్థ ఉద్యోగుల శ్రేయస్సును పెంపొందిస్తూ, ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని కల్పించడమే సంస్థ యొక్క ప్రధాన లక్ష్యం అని ఆయన అన్నారు. ఉద్యోగులందరూ యోగ ప్రాముఖ్యత తెలుసుకొని రోజువారి కార్యక్రమాలలో కొంత సమయం యోగాకు కేటాయించి ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఉద్యోగులకు తెలియజేశారు.



యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాక, మానసిక స్థిరత్వాన్ని కలిగించే సాధనం. ఇది ఉద్యోగుల్లో ఒత్తిడిని తగ్గించి, ఏకాగ్రతను పెంపొందించి, పనితీరును మెరుగుపరుస్తుందని అన్నారు. ముఖ్యంగా శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం కొత్తగూడెం ఏరియాలోని అన్ని మైన్స్ డిపార్ట్మెంట్లలో నిర్వహించాలని ఈ కార్యక్రమంకి ఉద్యోగులందరూ తప్పక హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అలాగే కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయంలో ఉదయం యోగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు, అధికారులు,కాంట్రాక్ట్ కార్మికులు ఉదయం నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమానికి హాజరై అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీలు ఏఐటియుసి యూనియన్ కే.సౌజన్య, ఐఎన్టియుసి యూనియన్ సిహెచ్.సాగర్, ఎస్ఓటు జీఎం జివి.కోటిరెడ్డి, పద్మావతిఖని ఏజెంట్ బి.రవీందర్, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, డిజిఎం (పర్సనల్) గామలపాటి వెంకట మోహన్ రావు, డీజీఎం(ఐఈడి) ఎన్.యోహాను, వివిధ విభాగాల అధిపతులు టి. సత్యనారాయణ, బి. మాధవ్, డివైపిఎం హరీష్ గోవర్ధన్, సీనియర్ పిఓలు మజ్జి మురళి, ఎండి. మతీన్ హుస్సేన్, అధికారులు రాధా నాగభూషణం, వి.మణి, ఉమామహేశ్వరి ఇతర ఉద్యోగులు, అధికారులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం దరఖాస్తుల ఆహ్వానం

**సివిల్స్ లో ప్రిలిమ్స్ పాసైన తెలంగాణ అభ్యర్థులు అర్హులు**

**ఈ నెల 23వ తేదీ నుంచి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ**

**మెయిన్స్ కు ఎంపికైన వారికి రూ.1లక్ష ఆర్థిక ప్రోత్సాహకం**

**తొలిసారిగా సింగరేణి కార్మికుల పిల్లలకూ రూ 1లక్ష సాయం**

**సీఎండీ ఎన్. బలరామ్**



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** దేశంలోనే ప్రతిష్టాత్మక సివిల్ సర్వీసెస్ పరీక్షకు సన్నద్ధమవుతున్న తెలంగాణ ప్రాంత అభ్యర్థులకు ఆర్థిక ప్రతిబంధకాలను తొలగించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచనతో సింగరేణి కాలరీస్ రూపొందించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకాన్ని ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నట్లు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ శుక్రవారం పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఇటీవల విడుదలైె సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన తెలంగాణ ప్రాంత అభ్యర్థులకు రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం కింద ఒక్కొక్కరికి రూ 1లక్ష నగదు ప్రోత్సాహకాన్ని అందించేందుకు ఈ నెల 23వ తేదీ నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. సివిల్స్ ప్రిలిమ్స్ లో ఉత్తీర్ణులైన సింగరేణి కార్మికుల పిల్లలకు కూడా రూ.లక్ష చొప్పున ఆర్థిక ప్రోత్సాహకం అందించనున్నట్లు వెల్లడించారు. సింగరేణి సామాజిక బాధ్యత నిధులతో గత ఏడాది ప్రారంభించిన ఈ పథకం మంచి ఫలితాన్ని ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో ఈ ఏడాది కూడా మరింత మందికి ప్రోత్సాహం అందించేందుకు దీన్ని కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. గత ఏడాది 140 మంది ప్రిలిమ్స్ పాసైన వారికి సాయం అందించగా.. 20 మంది మెయిన్స్ లోనూ ఉత్తీర్ణత సాధించి ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారని, ఇంటర్వ్యూలకు హాజరయ్యే వారికి మరో లక్ష రూపాయల సాయం కూడా అందించామని, వారిలో ఏడుగురు సివిల్స్ లో సత్తా చాటారని వివరించారు. ఈ ఏడాది కూడా వీలైనంత ఎక్కువ మంది సివిల్స్ లో విజయం సాధించి రాష్ట్రానికి, దేశానికి సేవ చేస్తారన్న విశ్వాసంతో అర్హులైన తెలంగాణ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. అభ్యర్థులు సింగరేణి వెబ్ సైట్ ను సందర్శించి ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. సివిల్స్ మెయిన్స్ పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థులకు ఇది ఒక గొప్ప అవకాశమని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# దమ్మపేట పోలీస్ వారి ఆధ్వర్యంలో దుకాణా దారులకు అవగాహన





**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)–** దమ్మపేట పోలీస్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం మందలపల్లి సెంటర్లో నేషనల్ హైవేపై రోడ్డుకి ఇరువైపులా ఆక్రమించి ఉన్న దుకాణా దారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో రోడ్డు భద్రత ప్రమాణాలను, మందలపల్లి సెంటర్‌లో జరుగు ఆక్సిడెంట్లపై అవగాహన నిర్వహించి వారిని రోడ్డు నియమాలకు అనుగుణంగా షాపులను పెట్టుకోవాల్సిందిగా సూచించారు. అలాగే గంజాయి వంటి మత్తు పదార్థాలు రవాణా, సేవించే వచ్చే దుష్ప్రభా వాలు అలాగే సైబర్ నేరాల గురించి వివరించారు. ఈ కార్యక్ర మంలో సిఐఅశ్వరావుపేట, ఎస్ఐ దమ్మపేట,సిబ్బంది పాల్గొన్నారు.

# వరుస ప్రమాదాలతో గాలిలో కలిసిపోతున్న ప్రాణాలు.......

**-ఖమ్మం బోనకల్లు ప్రధాన రహదారిపై నిత్యం రోడ్డు ప్రమాదాలు.......**

**-నాలుగు లైన్ల రహదారి కి మోక్షం ఎప్పుడు......**



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**

ఖమ్మం నుండి బోనకల్లు వెళ్లే ప్రధాన రహదారిపై నిత్యం పదుల సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రయాణికుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. గురువారం రోజు రాత్రి సమయంలో పందిళ్ళపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో నాగులవంచ నుండి ఖమ్మం వెళుతున్న కారు ఖమ్మం నుండి పందిళ్ళపల్లి వస్తున్న యువకుడిని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. శుక్రవారం రోజు గాంధీనగర్ శివారులో లారీ ఆటో ఢీకొని ఆటోలో ఉన్న యువకుడు మృత్యుతో పోరాడుతున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతిరోజు ఖమ్మం నుండి బోనకల్ వరకు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య చాలా ఎక్కువగానే ఉంటుంది. అధికారులు పాలకులు ఈ రహదారిపై ప్రయాణాలు చేస్తూ ఉంటారు. పాలకులు స్పందించి ఖమ్మం బోనకల్ రహదారిని నాలుగు లైన్ల రహదారిగా నిర్మించి ప్రమాదాల నివారించాలని ప్రయాణికులు కోరుతున్నారు. వాహనాల రద్దీతో వరుస ప్రమాదాలతో ప్రయాణికులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ ప్రమాదాల కారణంగా ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి కారణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.వేగంగా వాహనాలు నడపడం వల్ల నియంత్రణ కోల్పోయి ప్రమాదాలు జరుగుతున్నాయి. మద్యం సేవించి మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల డ్రైవర్ల ప్రతిస్పందన సమయం తగ్గిపోయి ప్రమాదాలు జరిగి ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతునాయి. రోడ్డుపై ఉన్న మలుపులు, గుంతలు, ఇతర అడ్డంకుల కారణంగా వాహనాలు నియంత్రణ కోల్పోయి ప్రమాదాలు జరుగుతున్నాయి. పాఠశాలలు, కళాశాలల దగ్గర వాహనదారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల పిల్లలు ప్రమాదాల బారిన పడుతున్నారు.





**రహదారి భద్రతా నియమాలను పాటించకపోవడం:**

చాలా మంది రహదారి భద్రతా నియమాలను పాటించకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. రహదారి భద్రత, ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు అవగాహన లేకపోవడం కూడా ప్రమాదాలకు ఒక కారణం.

**ప్రమాదాల నివారణకు చర్యలు:**

అతివేగాన్ని నియంత్రించాలి: రహదారిపై వేగ నియంత్రణ పరికరాలను ఏర్పాటు చేయాలి, అలాగే అతివేగంగా వెళ్లే వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.ప్రజలకు రహదారి భద్రతా నియమాలపై అవగాహన కల్పించాలి, అలాగే రహదారి భద్రతా నియమాలను పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. పాఠశాలల దగ్గర భద్రత పెంచాలి: పాఠశాలలు, కళాశాలల దగ్గర ట్రాఫిక్ పోలీసులను నియమించాలి, అలాగే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి. రహదారులను గుంతలు, దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మతు చేయాలి. అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి: ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటాం..... ఎస్ఐ నాగుల్ మీరా ప్రజలందరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించడం, అతివేగాన్ని నియంత్రించడం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం వంటి చర్యలు తీసుకోవడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చు అని చింతకాని ఎస్ఐ ఎస్.కె నాగుల్ మీరా అన్నారు.

# సినుకమ్మా - ఒక్కసారి వచ్చిపోవమ్మా!

**- వానల కోసం రైతన్నల ఎదురుచూపులు**

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



తిరుమలాయపాలెం మండల పరిధిలో రైతాంగం నైరుతి రుతుపవనాలు వస్తాయని భావించిన ముందస్తుగా వివిధ పంటలను సాగు చేశారు ఈసారి పది రోజుల ముందుగానే వచ్చిన నైరుతి రుతుపవనాలతో వర్షాలు కురుస్తాయని ఆశపడ్డ రైతన్నకు నిరాశనే మిగిలింది. ఇలా వచ్చిన వర్షాలు, ఊరించి ఊసూరుమనిపించాయి. వరుణుడు ముఖం చాటేయటంతో ఎండలు దంచికొడుతున్నాయి. ముందస్తు తొలకరి జల్లులకు విత్తనాలు విత్తుకున్న అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. నైరుతి రుతుపవనాలు వస్తాయని భావించిన రైతాంగం ముందస్తుగా వివిధ పంటలను సాగు చేశారు మొలకెత్తని విత్తనాల స్థానంలో మళ్లీ విత్తుకునేందుకు కొందరు సిద్ధం అవుతున్నారు. మొలకలు ఎండిపోకుండా నీళ్లు పోసి కాపాడుకునేందుకు మరికొందరు ప్రయత్నిస్తున్నారు. పగలు ఎండలు కాస్తున్నప్పటికీ, సాయంత్రం పూట ఆకాశం మబ్బులు పడుతుండటంతో వర్షం కురుస్తుందని ఆశగా ఆకాశంవైపు రైతన్నలు చూస్తున్నారు. కానీ వరుణుడు ముఖం చాటేస్తున్నాడు. అయితే వర్షాలు విస్తారంగా కురుస్తాయని భావించిన రైతులు వర్షాలు లేకపోవడంతో దిగాలు చెందుతున్నారు. వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి రైతులు ముందస్తు విత్తనాలు నాటారు. ప్రతీ రోజు వర్షాల కోసం రైతులు ఆకాశం వైపు చూస్తున్నారు.అయితే వర్షాలు విస్తారంగా కురుస్తాయని భావించిన రైతులు వర్షాలు లేకపోవడంతో దిగాలు చెందుతున్నారు. వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి రైతులు ముందస్తు విత్తనాలు నాటారు. ప్రతీ రోజు వర్షాల కోసం రైతులు ఆకాశం వైపు చూస్తున్నారు. రెండు రోజుల్లో వర్షాలు కురిస్తే వేసిన పంటలు మొలకెత్తుతాయని రైతులు ఎంతో ఆశాభావంతో ఉన్నారు. వరుణదేవుడు కరుణించి వర్షాలు కురువాలని రైతులు ఆకాశం వైపు చూస్తున్నారు. వర్షాలు కురవకపోతే పెట్టిన పెట్టుబడులు రావని.. మళ్లీ విత్తనాలు వేయాల్సిన పరిస్థితి వస్తుందని.. దీంతో రైతులకు మరింత భారంగా మారుతుందని వివిధ గ్రామాల రైతులు వాపోయారు.

# జీళ్ళచెరువు గ్రామంలో విద్యుత్ పోల్స్ నిర్మాణం

**-పనులను పరిశీలించిన డీఈ, ఏడీఈ**



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలోని పలు బజార్లలో శుక్రవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో కొత్త విద్యుత్ స్తంబాలను నిర్మాణం చేశారు. జీళ్ళచెరువు గ్రామంలో విద్యుత్ పోల్స్ కావాలని, చాలా బజార్లకు పోల్స్ లేవని, తద్వారా కరెంట్ సమస్య నెలకొందని రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. దీంతో తక్షణమే స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జీళ్ళచెరువు గ్రామంలో విద్యుత్ సమస్యను పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు. ఈమేరకు జీళ్ళచెరువు గ్రామ పంచాయతీకి మొత్తం 84పోల్స్ కేటాయించిన విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం గ్రామంలోని అన్ని బజార్లలో పోల్స్ ను ఏర్పాటు చేశారు. కాగా డీఈ నాగేశ్వరరావు, ఏడీఈ కోక్యానాయక్, ఏఈ అశోక్ విద్యుత్ పోల్స్ నిర్మాణ పనులను పరిశీలించారు. పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఈ నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామాలలో విద్యుత్ సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా నూతన పోల్స్ ఏర్పాటు చేస్తున్నామని, లూజ్ పోల్స్ ను తొలగించి ఆ ప్రాంతంలో నూతన పోల్స్ ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్ మెన్ కమళాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, తమ్మరబోయిన లక్ష్మయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పెన్షనర్స్ చట్ట సవరణను కేంద్రం వెనక్కి తీసుకోవాలి



**వైరాసూర్యమేజర్ న్యూస్:-**

వైరామండలశాఖఅధ్యక్షులుపి .సత్యనారాయణఅధ్యక్షతన20-06-2025 శుక్రవారంతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం వైరామండలశాఖసమావేశం నిర్వహించనైనది. మండల శాఖకార్యకలా పాలనివేదికనుయూనిట్ ప్రధాన కార్యదర్శి కృష్ణయ్యసూరి .ప్రవేశ పెట్టగా కమిటీ సభ్యులు చర్చించిఆమోదించారుఈ సమావేశానిక ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు, మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత బడ్జెట్ సమావేశంలో 1972 సెంట్రల్ సివిల్ సర్వీస్ పెన్షన్ రూల్స్ కు సవరణ చేయటం జరిగింది అని ఆ సవరణ పలితంగా 2026 తరవాత పదవీవిరమణ చేసే ఉద్యోగులకు మాత్రమే ధరల పెరుగుదల సూచీ కి అనుగుణంగా పెరిగే డీ ఏ వర్తిస్తుందని, అదే విధంగా పే రివిజన్ జరిగిన సందర్భంలో కూడా 2026 జనవరి నుండి రిటైర్ అయ్యే వారికి మాత్రమే వర్తిస్తాయి అని 2025 డిసెంబర్ వరకు రిటైర్ అయ్యేవారికివర్తించవు, తదా ్వరాకేంద్రప్రభుత్వం చేసిన ఈ సవరణవలన పాత పెన్షనర్స్ కు తీరని నష్టం జరుగుతుంది .కావున కేంద్రం చేసిన ఈ సవరణను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ తేది 23-6-2025 న దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లు ద్వారా మరియు తహశీల్దార్ల ద్వారా దేశ ప్రధాని కి మహా విజ్ఞాపన పత్రం ( మెగా మేమురాండం) ను దేశంలోని లక్షలాది మంది పెన్షనర్స్ సంతకాలతో సమర్పించాలని పిలుపు ఇవ్వటం జరిగింది. పెద్ద ఎత్తున ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయనఈసందర్భంగా చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ బాధ్యులుషేక్ వలీజాన్. యం.ఎ ాసుదాసు,యన్.పెంటయ్య,జీ. సుబ్బ య్య, చెరుకూరి ప్రసాదరావు., చల్లాకృష్ణారావు, సామినేని వేంకటే శ్వరరావు,ఏలూరి అరుణ,యం. శారద ,కే.పురుషోత్తం,కే.సరస్వతి. జీవి. కృష్ణారావు, కొంగర నాగేశ్వరరావు,షేక్. బాజీ, మాచర్లజయ శంకర్,తదితరులుపాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ క్రాంతి కుమార్ ను సత్కరించిన తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు

ఖమ్మం (సూర్య బ్యూరో):

ఖమ్మం జిల్లాలో యూత్ కాంగ్రెస్ విస్తరణ, బలోపేతానికి విశేష కృషి చేసినందుకు యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ కె. క్రాంతి కుమార్ ను తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జెక్కిడి శివ చరణ్ రెడ్డి శుక్రవారం ఖమ్మంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సత్కరించారు . యూత్ కాంగ్రెస్ చేపట్టిన ఆన్ లైన్ పోర్టల్ విధానంలో ప్రత్యేకత చాటడంలో క్రాంతి కుమార్ ముందంజలో నిలిచారు . ఈ సందర్భంగా.. జెక్కిడి శివ చరణ్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ జిల్లా ఇన్ చార్జ్ దీపక్ ప్రజ్ఞా ప్రత్యేకంగా సత్కరించారు . భవిష్యత్తులోనూ.. మరింతగా రాణించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు .

